www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

## ఆర్. వి. యం హాస్పిటల్ లో అరుదైన కంటి శస్త్ర చికిత్స



3

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 09 | ఆదివారం 04 - 05 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

### ఆ ఉగ్రవాదుల్ని

## వదిపెట్టం



తొలిఅడుగు, న్యూఢిల్లీ : జమ్మూకాశ్మీర్, పహల్గామ్‌లోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు పర్యాటకులపై కాల్పులు జరిపిన సంగతి

2




### పాక్‌పై భారత్ ఎకనామిక్

## సర్జికల్ స్ట్రయిక్

**పార్సిల్స్, మెయిల్స్ సేవల నిలిపివేత**

తొలిఅడుగు, న్యూఢిల్లీ : పాకిస్తాన్‌పై ముప్పేటదాడి చేస్తోన్న మోదీ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. విర్రవీగుతున్న పాకిస్తాన్ ఆర్థికవ్యవస్థను దెబ్బతీస్తేనే కరెక్ట్ అని కేంద్రం

2





### విస్తీర్ణం పెరిగితే ..

# కేంద్రసాయం కట్!

**- ఇందిరమ్మ ఇల్లు 600 చ.అ. దాటొద్దంటూ షరతు - అయోమయంలో లబ్ధిదారులు**

తొలిఅడుగు, హైదరాబాద్ : ఇందిరమ్మ ఇండ్ల వైశాల్యాన్ని కుదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అకస్మాత్తుగా నిర్ణయం తీసుకోవడంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. మొదట 350 చదరపు అడుగులకు తగ్గకుండా ఎంత విస్తీర్ణంలోనైనా నిర్మించుకోవచ్చని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం, తాజాగా 600 చదరపు అడుగులకు మించరాదని, ఒకవేళ మించితే ఇంటి నిర్మాణం ప్రారంభమైనా రద్దుచేస్తామని స్పష్టం చేసింది. కేంద్ర నిబంధనలే ఇందుకు కారణమని తెలిసింది. కేంద్ర నిబంధనల ప్రకారం ఇండ్ల నిర్మాణం లేకుంటే ఆర్థికసాయం అందే అవకాశం లేదు. ఈ నేపథ్యంలోనే రేవంత్ ప్రభుత్వం అకస్మాత్తుగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమచారం. నిరుపేదలకు మాత్రమే ఇండ్లు



మంజూరయ్యేలా కేంద్ర ప్రభుత్వం పీఎంఏవై నిబంధనలను రూపొందించింది. కేంద్ర ప్రభుత్వ సహాయంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నది. పీఎంఏవై (అర్బన్), పీఎంఏవై (గ్రామీణ్) పేరుతో రెండు విధాలుగా కేంద్రం ఈ పథకాన్ని అమలు చేస్తున్నది.గ్రామీణ ప్రాంతాల్లో ఒక్కో యూనిట్‌కు రూ. 1.2 లక్షలు, కొండ ప్రాంతాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలకు

2




### ఆపిల్‌ను వెనక్కినెట్టిన

## మైక్రోసాఫ్ట్

తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: టెక్నాలజీ ప్రపంచంలో సుదీర్ఘ కాలంగా అగ్రస్థానంలో కొనసాగుతున్న ఆపిల్‌ను వెనక్కి నెట్టి, సాఫ్ట్‌వేర్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ప్రపంచంలోనే అత్యంత విలువైన కంపెనీగా అవతరించింది. క్లౌడ్

2

## క్షిపణి ప్రయోగించి నవ్వులపాలైన పాక్..!



తొలిఅడుగు, న్యూఢిల్లీ : పహల్గామ్ ఉగ్రదాడి తరువాత మళ్లీ పాకిస్తాన్ కవ్వింపు చర్యలు కొనసాగుతున్నాయి. భారత్‌తో తీవ్ర

2

## ఉగ్రదాడి గురించి అమెరికాకు తెలుసు

**ఉగ్రదాడి గురించి పూర్తి సమాచారం అమెరికా ఇంటెలిజెన్స్ వద్ద ఉందన్న పాల్**

తొలిఅడుగు, డెస్క్ : పహల్గామ్ ఉగ్రదాడి గురించి అమెరికాకు తెలుసని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఉగ్రదాడికి సంబంధించిన పూర్తి సమాచారం అమెరికా ఇంటెలిజెన్స్ వద్ద ఉందని అన్నారు. పహల్గామ్‌లో దాడులు ఎవరు చేశారు, ఎందుకు చేశారు, వారి వెనుక ఎవరున్నారనే విషయాలు అమెరికా నివేదికలో ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఈ దాడి ఎవరు, ఎవరి కోసం చేశారనే వివరాలు కూడా నివేదికలో ఉన్నాయని తెలిపారు. వాషింగ్టన్ పోస్ట్ జర్నలిస్టును టర్కీలోని సౌదీ ఎంబసీలోనే ముక్కలు ముక్కలు



2

## తప్పు జరిగితే కాల్ చేయాలి

**నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు.. తప్పు జరిగిందని తెలిస్తే..**

తొలిఅడుగు, హైదరాబాద్ : రాష్ట్రంలో ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు కట్టించాలనే లక్ష్యంతోనే తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అయితే నిజమైన అర్హులకు మాత్రమే ఈ పథకం వర్తించాలని అధికారులను మంత్రి పొంగులేటి సూచించారు. ఇందులో ఎక్కడా తప్పు జరగకుండా చూసే బాధ్యత ఇంజనీర్లదేనని మంత్రి అన్నారు. న్యాక్‌లో శిక్షణ పూర్తి చేసుకొని రిజిస్ట్రేషన్ల శాఖలో పదోన్నతి పొందిన వారికి ఆర్డర్ కాపీలు

2





### తెలుగురాష్ట్రాలకు రెండు

## వందేభారత్ స్లీపర్స్

తొలిఅడుగు, హైదరాబాద్ : అధునాతన టెక్నాలజీతో భారత రైల్వేశాఖ రూపురేఖలనే మార్చింది వందేభారత్ రైలు. పూర్తి స్వదేశీ టెక్నాలజీతో తయారైన ఈ రైలు భారత రైల్వే వ్యవస్థలో కొత్త అధ్యాయనాన్ని తీసుకొచ్చింది. ఇప్పటికే పగటి వేళల్లో తెలుగురాష్ట్రాల్లో పరుగులు పెడుతున్న ఈ వందేభారత్ రైలు..ఇక రాత్రివేళల్లో కూడా అందుబాటులోకి రానుంది. ఈ మేరకు తెలుగు రాష్ట్రాలకు రెండు వందేభారత్ స్లీపర్ ట్రైన్స్ రాబోతున్నట్టు తెలుస్తోంది. సరి కొత్త స్వదేశీ టెక్నాలజీతో రూపు

2

## వర్షాలే వర్షాలు



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణలో వాతావరణం ఒక్కోసారి ఒక్కోలా మారిపోతుంది. అప్పటి వరకు వేడి గాలులు, ఎండవేడిమితో అల్లాడిపోతున్న ప్రజలకు సాయంత్రం కాగానే చల్లటి వాతావరణం ఉపశమనాన్ని ఇస్తోంది. అంతేకాకుండా ఉన్నట్టుండి వర్షాలు కూడా పడుతున్నాయి. ఉదయం ఎండగా ఉంటూ.. సాయంత్రం వేళల్లో ఆహ్లాదకరమైన వాతావరణంతో ప్రజలకు ఊరట కలిగిస్తోంది. ఇదిలా ఉండగా.. తెలంగాణలో వర్షాలపై వాతావరణ శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది.

2



## స్కాములు చేసిన వారిని వదలం

తొలిఅడుగు, మహబూబాబాద్: గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో స్కీముల పేరుతో స్కాములు చేసిన వారిని వదలమని మంత్రి సీతక్క హెచ్చరించారు. ఇవాళ(శనివారం) కొత్తగూడ మండలం బత్తులపల్లిలో మంత్రి సీతక్క పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. గొర్రెల పంపిణీ స్కీములో డబ్బులు తీసుకున్న వారిని ముక్కుపిండి వసూల్ చేస్తామని అన్నారు. తమ ప్రభుత్వంలో ఈ గొర్రెల పథకాన్ని వినుత్నగా అమలు చేస్తామని ప్రకటించారు. రామప్ప వరల్డ్ హెరిటేజ్ కాబట్టి ప్రపంచ దేశాల సుందరీమణులను ఆహ్వానిస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# ఆపిల్‌ను వెనక్కినెట్టిన మైక్రోసాఫ్ట్

మొదటిపేజీ తరువాయి

కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాలలో కనబరుస్తున్న అసాధారణ వృద్ధి మైక్రోసాఫ్ట్‌కు ఈ ఘనతను సాధించిపెట్టింది. శుక్రవారం నాడు అమెరికా స్టాక్ మార్కెట్లు ముగిసే సమయానికి మైక్రోసాఫ్ట్ మార్కెట్ క్యాపిటలైజేషన్ (మార్కెట్ విలువ) 3.235 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇదే సమయంలో, ఐఫోన్ తయారీదారు ఆపిల్ మార్కెట్ విలువ 3.07 ట్రిలియన్ డాలర్ల వద్ద ముగిసింది. దీంతో టెక్ ప్రపంచంలో మైక్రోసాఫ్ట్ అగ్రపీఠాన్ని కైవసం చేసుకుంది. ఈ జాబితాలో ప్రముఖ చిప్ తయారీ సంస్థ ఎన్విడియా 2.76 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ విలువతో మూడో స్థానంలో నిలిచినట్లు 'ది ఇన్ఫర్మేషన్' న్యూస్‌లెటర్ నివేదించింది. గత గురువారం విడుదలైన మార్చి త్రైమాసిక ఆర్థిక ఫలితాలు విశ్లేషకుల అంచనాలను మించిపోవడంతో మైక్రోసాఫ్ట్ షేర్లు భారీగా పెరిగాయి. తమ క్లౌడ్ సేవలు, ఏఐ ఉత్పత్తులకు డిమాండ్ స్థిరంగా కొనసాగుతోందని కంపెనీ సీఈఓ పెట్టుబడిదారుల సమావేశంలో హైలైట్ చేశారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్‌పై మైక్రోసాఫ్ట్ వ్యూహాత్మకంగా దృష్టి సారించడంపై పెట్టుబడిదారులలో విశ్వాసం పెరుగుతోందని ఈ ఏడాది కంపెనీ షేర్ల పనితీరు సూచిస్తోంది. 2015 అక్టోబర్‌లో కూడా అజూర్ క్లౌడ్ వ్యాపారం ఆదాయం రెట్టింపు కావడంతో మైక్రోసాఫ్ట్ షేర్లు 10 శాతం పెరిగిన విషయాన్ని ఇన్వెస్టోపీడియా గుర్తుచేసింది.

# నవ్వులపాలైన పాక్..!

మొదటిపేజీ తరువాయి

సమయంలో పాక్ సైన్యం క్షిపణి పరీక్ష చేసింది. బాలిస్టిక్ మిస్సైల్‌ను పరీక్షించినట్టు పాక్ సైన్యం ప్రకటించింది. దీనిని ముమ్మాటికి కవ్వింపు చర్యగానే భావిస్తునట్టు భారత్ స్పష్టం చేసింది. 450 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను ఈ మిస్సైల్ చేధిస్తుంది. ఖండాంతర క్షిపణులు తమ దగ్గర ఉన్నాయని భారత్‌కు సందేశం పంపే ప్రయత్నం చేస్తోంది పాకిస్తాన్. భూతలం నుంచి భూతలం మీద ఉన్న టార్గెట్లను ఈ మిస్సైల్ చేధిస్తుంది. గతంలో ఈ క్షిపణిని పలుమార్లు పాకిస్తాన్ ఆధునీకరించింది. 2000 కిలోమీటర్ల వరకు ఉన్న లక్ష్యాలను ఈ మిస్సైల్ చేధిస్తుందని గొప్పలు చెప్పుకుంటోంది పాకిస్తాన్. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత భయాందోళనలకు గురైన పాకిస్తాన్ ఇప్పుడు క్షిపణి పరీక్షల పేరుతో తన డొల్ల సైనిక శక్తిని ప్రదర్శిస్తోంది. శనివారం(మే 3) పాకిస్తాన్ ఉపరితలం నుండి ఉపరితలానికి అబ్దాలి క్షిపణి శిక్షణ ప్రయోగాన్ని నిర్వహించింది. ఎక్సర్‌సైజ్ సింధు కింద నిర్వహించిన ఈ పరీక్షను ఇస్లామాబాద్ ఒక పెద్ద విజయంగా అభివర్ణించింది. కానీ వాస్తవం ఏమిటంటే అబ్దాలి గరిష్ట పరిధి కేవలం 450 కిలోమీటర్లు మాత్రమే, ఇది లాహెూర్ నుండి పెషావర్ వరకు చేరుకోలేదు. కానీ ఇస్లామాబాద్ వరకు మాత్రమే వస్తుంది. వాస్తవానికి, లాహెూర్ నుండి పెషావర్ దూరం 521 కిలోమీటర్లు, ఇస్లామాబాద్ దూరం కేవలం 378 కిలోమీటర్లు. అటువంటి పరిస్థితిలో, ఈ క్షిపణి లాహెూర్ నుండి ఇస్లామాబాద్ వరకు ఉన్న దూరాన్ని మాత్రమే అధిగమించగలదు.

# పాక్‌పై భారత్ ఎకనామిక్ సర్జికల్ స్ట్రయిక్

భావిస్తోంది. పాకిస్తాన్ దిగుమతులపై నిషేధం విధించారు. ఈ నిషేధం అన్ని వస్తువులకు , ఉత్పత్తులకు వర్తిస్తుందని కేంద్రం స్పష్టం చేసింది. దిగుమతులతోపాటు, గూడ్స్ ట్రాన్సిట్‌పై కూడా నిషేధం విధించారు. జాతీయ భద్రతను దృష్టిలో పెట్టుకుని కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఎలాంటి మినహాయింపులు కావాలన్నా ముందస్తు అనుమతులు తీసుకోవాలని వాణిజ్య శాఖ స్పష్టం చేసింది. పాకిస్తాన్‌పై భారత్ ఆంక్షల పర్వం కొనసాగుతోంది. భారత నౌకాశ్రయాల్లోకి పాకిస్తాన్ నౌకలు రాకుండా నిషేధం విధించారు. అదే విధంగా భారత నౌకలు పాక్ పోర్టుల్లోకి వెళ్లరాదని ఆదేశాలు జారీ చేశారు. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని కేంద్రం ప్రకటించింది. పహల్గామ్ దాడికి పాకిస్తాన్‌ను అన్ని రకాలుగా కౌంటర్ ఇస్తోంది భారత్. పహల్గామ్‌లో ఉగ్రదాడికి దిగిన పాకిస్తాన్ సంగతి చూడాలని కేంద్రం డిసైడ్ అయింది. ఇందులోభాగంగా, ఇప్పటికే పాక్ జాతీయులను భారత్ విడిచి వెళ్లిపోవాలని కేంద్రం ఆదేశించింది. అంతేగాకుండా, పాక్ గగనతలాన్ని వాడుకోకూడదని నిర్ణయించింది. ఈ క్రమంలోనే వాణిజ్యపరమైన కఠిన నిర్ణయాలను కూడా కేంద్రం తీసుకుంది. పాకిస్తాన్‌కు వరుస షాకులిస్తోంది భారత్. పాకిస్తాన్‌కు పోస్టల్ సర్వీసెస్‌ను నిలిపివేశారు. పాక్‌కు మెయిల్స్‌తో పాటు , పార్సిల్‌పై నిషేధం విధించారు. పాకిస్తాన్ వెబ్‌సైట్లపై బ్యాన్ విధించారు.

# ఆ ఉగ్రవాదుల్ని వదిపెట్టం

తెలిసిందే. ఉగ్రమూకల కాల్పుల్లో మొత్తం 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఏప్రిల్ 22వ తేదీన జరిగిన ఈ సంఘటన ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం .. ఉగ్రవాదులకు, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పే దిశలో చర్యలు మొదలెట్టింది. సరిహద్దుల దగ్గర యుద్ధ వాతావరణం నెలకొంది. ప్రధాని నరేంద్ర మోదీ ఉగ్రవాదం గురించి తరచుగా స్పందిస్తూనే ఉన్నారు. శనివారం కూడా ప్రధాని మోదీ ఉగ్రవాదంపై మాట్లాడారు. ఉగ్రవాదులపై .. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# పహల్గామ్ ఉగ్రదాడి గురించి అమెరికాకు తెలుసు

మొదటిపేజీ తరువాయి

చేశారని, అది చేయించింది ఎవరు, చేసింది ఎవరో కూడా అందరికీ తెలుసని అన్నారు. ఈ దుర్ఘటనను ప్రపంచమంతా ఖండించిందని, కానీ ట్రంప్ మాత్రం మిలియన్ల డాలర్లు తీసుకొని సౌదీని కాపాడారని ఆరోపించారు. రాజకీయాల్లో డబ్బుతో ఎవరినైనా కొనేసే కుట్రలు చేస్తున్నారని, ఆ చట్టాన్ని కూడా డబ్బుతో కొనేస్తున్నారని విమర్శించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం గురించి మాట్లాడుతూ, రష్యా ఆక్రమించిన 20 శాతం ఉక్రెయిన్ ప్రాంతాన్ని రష్యాకు ఇచ్చేయాలని ట్రంప్ మాట్లాడుతున్నారని, దీనిని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. ట్రంప్ ప్రకారం చైనా ఆక్రమించిన భారత భూభాగాన్ని చైనాకు ఇచ్చేయాలా అని ప్రశ్నించారు. ఆ విషయానికి వస్తే చైనా ఆక్రమించిన హాంకాంగ్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ ప్రాంతాలను కూడా ఆ దేశానికే ఇచ్చేయాలా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తప్పు జరిగితే కాల్ చేయాలి

మొదటిపేజీ తరువాయి

అందజేసి సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు న్యాక్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న 390 మంది అసిస్టెంట్ ఇంజనీ ర్లు రిజిస్ట్రేషన్ల శాఖలో పదోన్నతలు పొందారు. ఈ సందర్భంగా న్యాక్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తెలంగాణ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. న్యాక్‌లో శిక్షణ పూర్తి చేసుకొని రిజిస్ట్రేషన్ల శాఖలో పదోన్నతల పొందిన వారికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆర్డర్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ శాఖలో పదోన్నతి పొందిన ఇంజనీర్లు గృహ నిర్మాణ శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. తప్పు జరిగిందని తెలిస్తే చర్యలు తీసుకుంటాం అన్నారు. ఇక ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు విషయంలో అధికారులు బాధ్యతతో పనిచేయాలన్నారు. నిజమైన నిరుపేదలు, లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలన్నారు. ఇళ్ల కేటాయింపుయ విషయంలో ఎక్కడా, ఎలాంటి తప్పు జరగకుండా చూసుకునే బాధ్యత ఇంజనీర్లదేనని ఆయన తెలిపారు. తప్పు జరిగిందని తెలిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మేరకు ఒక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు.



ఎక్కడైనా తప్పు జరిగితే ఆ టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలని మంత్రి సూచించారు.

# తెలుగురాష్ట్రాలకు రెండు వందేభారత్ స్లీపర్స్

మొదటిపేజీ తరువాయి

దిద్దుకుంటున్న వందేభారత్ స్లీపర్ రైళ్లు తెలుగు రాష్ట్రాల్లో పట్టాలెక్కేందుకు సిద్ధమయ్యాయి. అయితే తొలి విడతలోనే వీటిని తెలుగు రాష్ట్రాలకు కేటాయించేందుకు కేంద్రం ఆమోదం తెలిపినట్టు తెలుస్తోంది. తాజాగా రైలు కోటా డివిజన్‌లో సక్సెస్ ఫుల్‌గా ట్రయల్ రన్ పూర్తి చేసుకున్న వందేభారత్ స్లీపర్ ట్రైన్స్ త్వరలోనే పట్టాలెక్కనున్నాయని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 136 మార్గాల్లో ఈ వందేభారత్ రైళ్ల అందుబాటులో ఉన్నాయి. కాగా తెలుగు రాష్ట్రాలతో సహా పలు రాష్ట్రాల్లో ఈ రైళ్లకు డిమాండ్ పెరగడంతో.. వందేభారత్ స్లీపర్లను కూడా తీసుకురావాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తొలి విడతగా 9 వందేభారత్ స్లీపర్ ట్రైన్ సర్వీసులు ప్రారంభించేలా ప్రణాళికలు సిద్ధంచేసుకోంది. ఈ రైళ్లు పూర్తి స్వదేశీ టెక్నాలజీతో తయారవుతున్నట్టు తెలుస్తోంది. ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి ప్రయాణ అనుభవాన్ని ఇచ్చే రీతిలో రైల్వేశాఖ వీటిని తయారు చేసింది. ప్రయాణికుల రాత్రి ప్రయాణాలకు వీలుగా ఉండేలా రైల్వే శాఖ ఈ రైళ్లను రూపొందించింది. ఈ రైళ్లు 16 కోచ్ లతో మొత్తం 1,128 బెర్తులు ప్రయాణీకులకు అందుబాటులో ఉంటాయి. ఈ రైళ్లలో ఏపీ ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ ఏసీ, ఏసీ త్రీ టైర్ అందుబాటులో ఉంటాయి. అయితే దేశవ్యాప్తంగా మొత్తం 24 వందేభారత్ స్లీపర్ ట్రైన్స్‌ను రైల్వేశాఖ అందుబాటులోకి తీసుకురానున్నట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగానే తెలుగు రాష్ట్రాలకు రెండు కేటాయించేలా నిర్ణయించినట్లు సమాచారం. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో సేవలు అందిస్తున్న వందేభారత్ రైళ్లకు భారీగా ఆదరణ పెరుగుతోంది. దీంతో, దూర ప్రయాణాలు సాగించే ప్రయాణికుల కోసం వందేభారత్ స్లీపర్ ట్రైన్స్‌ను కేటాయించాలని తెలుగురాష్ట్రాల ఎంపీలు కేంద్రాన్ని కోరినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రెండు తెలుగురాష్ట్రాలకు కేంద్రం తొలి విడతలోనే వందేభారత్ స్లీపర్ ట్రైన్లను కేటాయించినట్టు తెలుస్తోంది.

# వర్షాలే వర్షాలు

మొదటిపేజీ తరువాయి




రాష్ట్రాన్ని భారీ వర్షాలు ముంచెత్తనున్నట్లు పేర్కొంది. ఏయే జిల్లాలో వర్షాలు పడనున్నాయో వెల్లడించింది. రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. రేపటి నుంచి మూడు వర్షాలు పడనున్నాయి. బంగాళాఖాతంలో ఉత్తర, దక్షిణ ద్రోణి ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉదయం పూట ఎండలు దంచికొట్టినప్పటికీ సాయంత్రం వేళల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని.. ఈదురుగాలులతో కూడిన వర్షం పడనున్నట్లు వెదర్ రిపోర్ట్ చెబుతోంది. రాష్ట్రంలో ఏయే జిల్లాలో వర్షాలు పడతాయనే విషయాన్ని కూడా వాతావరణ వాఖ ప్రకటించింది. ముఖ్యంగా ఖమ్మం, మహబూబాబాద్ నల్లగొండ, వరంగల్, జనగాం, సూర్యాపేట, కొత్తగూడెం, ములుగు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఎక్కువగా ఉంది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తమంగా ఉండగాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. మరోవైపు అకాల వర్షాలకు రైతులు అల్లాడిపోతున్నారు. ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షం కురవగా.. పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికి రాకముందే వర్షానికి దెబ్బతినడంతో రైతులు బాధ వర్ణణాతీతమనే చెప్పుకోవాలి. ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో పాటు వడగళ్ల వర్షంతో పంటలకు అపారనష్టం వాటిల్లింది.

# విస్తీర్ణం పెరిగితే కేంద్రసాయం కట్

రూ. 1.3 లక్షల చొప్పున కేంద్రం సాయం అందిస్తున్నది. పట్టణ ప్రాంతాల్లో అయితే రూ. 2.5 లక్షల వరకు ఆర్థికసాయం అందిస్తున్నది. అర్బన్‌లో ఇంటి వైశాల్యం 30 చ.మీ., గరిష్ఠంగా 45 చ.మీ. మించరాదు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి వైశాల్యం 25 చదరపు మీటర్లకు తగ్గకుండా ఉండాలన్న నిబంధన ఉన్నది. ఇంతకంటే ఎక్కువ వైశాల్యంలో నిర్మించాలనుకుంటే కేంద్ర గృహ నిర్మాణ మంత్రిత్వశాఖ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ మేరకు నిరుడు చివర్లోనే కేంద్రం స్పష్టమైన నిబంధనలు విడుదల చేసింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం దీనిని గుర్తించకుండా ఎంత వైశాల్యంలోనైనా నిర్మించుకోవచ్చని మొదట చెప్పింది. మొదటి విడత ఇండ్ల నిర్మాణం మొదలయ్యాక కేంద్ర సాయం కోసం దరఖాస్తు చేసిన సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిబంధనలు చూసుకుని జరిగిన పొరపాటును గుర్తించింది.


ఈ ఏడాది 4.5 లక్షల ఇండ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 72,045 ఇండ్లను మంజూరు చేసింది. ఇందులో చాలావరకు గ్రౌండ్ అయ్యాయి. ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం పునాదులు పూర్తయ్యాక మొదటి ఇన్‌స్టాల్‌మెంట్ విడుదల చేయాల్సి ఉంది. అయితే కొన్ని ఇండ్లు 600 చదరపు అడుగులకన్నా అధికంగా ఉండటంతో వాటికి కేంద్రం నుంచి నిధులు విడుదలయ్యే అవకాశం లేకుండా పోయింది. దీంతో ఏమి చేయాలో అర్థంకాక రాష్ట్ర ప్రభుత్వం తలపట్టుకుంటున్నది. అదనపు వైశాల్యంలో నిర్మించుకున్న ఇండ్లను రద్దుచేయాలా? లేక కేంద్రంతో సంబంధం లేకుండా రూ. 5 లక్షలు మొత్తం తమ ఖజానా నుంచే ఇవ్వాలా? అన్న విషయాన్ని తేల్చుకోలేకపోతున్నది.



# పల్లె విద్యార్థుల సృజనాత్మకతకు పట్టం కట్టే దిశలో యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్.

– నీలం సంపత్ కుమార్ ప్రధానోపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల పాషిగామ







తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిధి:– మే 03 : వేసవికాలంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యొక్క సృజనాత్మకతను, వారిలోని నైపుణ్యాలను మెరుగుపరుచుటకు తెలంగాణ ప్రభుత్వం, విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్ లను ఏర్పాటు చేసింది.

ఇందులో భాగంగా వేసవి క్రీడా శిబిరాలతో పాటు, డ్రాయింగ్, డాన్సింగ్ మరియు వెనుకబడిన విద్యార్థులకు చదవడం, రాయడం, అర్థమెటిక్ ( గణిత పరిక్రియలు) ఇటువంటి వాటిలో నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు ప్రతి మండలానికి నాలుగు ప్రదేశాలలో క్యాంప్ లను ఏర్పాటు చేయడం జరిగింది. వెల్గటూర్ మండలంలో చేగ్యాం, వెల్గటూర్,పాశిగామ పాఠశాలలో స్వచ్ఛంద సేవకులతో ( వాలంటీర్) మే 1 నుండి 31 వరకు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ప్రధానోపాధ్యాయులు సంపత్ ప్రారంభించారు. ప్రభుత్వం కల్పించిన ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు వారి యొక్క భవిష్యత్ తరగతులకు ముందస్తు గా సంసిద్ధులుగా ఉండాలని, గ్రామంలో 1 నుండి 9 తరగతుల వరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మాత్రమే దీనికి అర్హులని తెలిపారు చెగ్యాం పాఠశాలలో మండల విద్యాధికారి ప్రభాకర్, వెల్గటూర్ పాఠశాలలో సిఆర్పి వైద్య వెంకటేశ్వర్లు క్యాంపులను ప్రారంభించారు.

# ఆర్. వి. యం హాస్పిటల్ లో అరుదైన కంటి శస్త్ర చికిత్స



తొలిఅడుగు, గజ్వేల్, మే 03 : రాజీవ్ రహదారి ప్రక్కన గల లక్ష్మక్కపల్లి వంటిమామిడిలో గల 1350 పడకల ఆర్.వి.యం హాస్పిటల్లో 3-5-2025 శనివారం రోజు ఆర్. వి. యం హాస్పిటల్లో మరో అరుదైన కంటి శస్త్ర చికిత్స ( ఆపరేషన్ ) వివరాల్లోకి వెళితే కట్ల సమ్మాయ్య వయస్సు 75 గ్రామం :- బస్వరాజుపల్లి, మ :- ఘనపూర్. జిల్లా :- జయశంకర్ భూపాలపల్లి. కాగా ఇతను చాలా సంవత్సరాల నుండి అతని ఎడమ కన్ను గుడ్డు పూర్తి గ చెడిపోయి ఉంది. అతని కుటుంబ సభ్యులు ఆ నోటా – ఈ నోటా ఆర్.వి.యం హాస్పిటల్లో అధునాతనమైన కంటి వైద్యం కోసం తెలుసుకొని హాస్పిటల్ కు రాగ అతనికి ఆర్.వి.యం కంటి వైద్యులు కంటికి సంబంధించిన అన్నిరకముల పరీక్షలు ఉచితంగా చేసి ఆతని కంటికి కర్నియల్ అల్సర్ ఉంది అని గుర్తించి గంటకు పైగా శ్రమించి అల్సర్ ను పూర్తిగా తొలగించి కృత్రిమ గుడ్డును అమర్చడం జరిగింది. ఈ ఆపరేషన్ విజయవంతం కావడంతో రోగి కుటుంబ సభ్యులు వారి వారి మిత్రులు గ్రామ పెద్దలు శ్రేయోభిలాషులు పెద్దలు పెద్ద ఎత్తున హాస్పిటల్ కు వచ్చి హాస్పిటల్ ను పొగడ్తలు ముంచేశారు, ఈ శస్త్ర చికిత్సలో ప్రముఖ అపారమయిన అనుభవజ్ఞులైనటువంటి కంటి వైద్య నిపుణులు నిష్ణాతులైన డాక్టర్ నర్సయ్య మరియు డాక్టర్ కపిల్ వారి వైద్యబృందం పాల్గొన్నారని ఒక ప్రకటనలో ఆర్.వి యం హాస్పిటల్ సీఈవో దేవరకొండ శ్రీనివాసరావు గారు తెలపడం జరిగింది.

# కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కులగణన ఎందుకు చేయలేదు..

– తెలంగాణాలో కులగణన సర్వే పారదర్శకంగా లేదు.. – బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మ్రిపెల్లి సత్యమ్ .




తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిధి, మే 03 : పెగడపెల్లి: మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనగనణ,కులగణన చేపట్టాలని నిర్ణయిస్తే కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేయడం వల్లే సాధ్యం అయిందని అది కాంగ్రెస్ విజయం అని కాంగ్రెస్ నాయకులు చెప్పుకోవడం సిగ్గుచేటని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మ్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. బ్రిటిష్ పాలనలో 1931 లో కుల గణన జరిగిన తర్వాత పదహారేళ్లకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అరవై ఏళ్ళు దేశాన్ని ఏకచత్రాదిపత్యంగా పాలించి అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన ఎందుకు చేయలేదని ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండగానే కులగణన చేయాలని డిమాండ్ చేయడం రాజకీయ అవకాశవాదం కాదా అని ప్రశ్నించారు.తెలంగాణా రాష్ట్రములో కుల గణన చేశామని దీనినే కేంద్ర ప్రభుత్వం నమూనాగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సూచించడం విడ్డురంగా ఉందని అన్నారు.తెలంగాణాలో ముఖ్యమంత్రి చేయించిన సర్వే తప్పుడు సర్వే అని తెలంగాణాలో ఒక్క క్రైస్తవ కుటుంబం కూడా ఉందని కులగణన సర్వేలో తేలకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని అన్నారు.తెలంగాణలో ఒక్క క్రైస్తవ కుటుంబం లేనప్పుడు కొత్తగా నిర్మించే చర్చిలకు ఎందుకు అనుమతి ఇస్తున్నారని గతంలో ఉన్న చర్చిల యొక్క ఆస్తులను ఎందుకు ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవడం లేదని అన్నారు. కానీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జనగనణ, కులగణన పారదర్శకంగా ఉంటుందని దీనిద్వారా స్వదేశీయులు ఎవరు అక్రమంగా దేశంలోకి ప్రవేశించి దొంగ ఆధారాలతో స్థిరపడ్డ విదేశీయులు ఎవరో కుడా గుర్తించవచ్చని అన్నారు. వేలమంది రోహింగ్యాలకు ఎవరు ఆశ్రమం ఇస్తున్నారో వారు ఎన్నేళ్ళుగా ఇక్కడే ఉంటున్నారో మొత్తం లెక్కలు పక్కాగా ఉంటాయని అన్నారు. తెలంగాణా ప్రభుత్వం చేసిన కులగణన పారదర్శకంగా లేనందున కాంగ్రెస్ చేసిన సూచనలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు.తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే పారదర్శకంగా ఉంటే కులాలవారీగా ఎంత జనాభా ఉందనేది ఎందుకు చెప్పలేదని సర్వే పేరుతో స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్ వేసి తెలంగాణా ప్రజలను మోసం చేసింది అన్నారు.హిందువులకు సంబందించిన గుళ్ళు గోపురాలు భూములు దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోకి ప్రభుత్వం తీసుకున్నప్పుడు మసీదులను, చర్చీలను ప్రభుత్వ ఆధీనంలోకి ఎందుకు తీసుకోలేదని సెక్యూలరిజం అంటే ఇదేనా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు







తొలిఅడుగు, మణుగూరు, మే 03 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రం లో తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన బూర్గంపాడు మండలానికి చెందిన 105 మందికి 1కోటి 5 లక్షల12వేల 180 రూపాయల విలువ గల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం. అయన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ సబ్బండ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. మహిళల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు, బూర్గంపాడు మండలానికి కోట్ల నిధులు సమకూర్చి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని, పేద ప్రజల శ్రేయస్సు కొరకే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం,గ్యాస్ సబ్సిడీ, రైతు రుణమాఫీ, సన్న బియ్యం, సన్న ధాన్యం పంటకు 500 బోనస్, ఇలా అనేక పథకాలను అమలు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలియజేశారు,అదేవిధంగా వేసవి ఎండలు తీవ్రంగా ఉన్నాయని, ప్రజలు జాగ్రత్తలు తీసుకొని తీవ్ర ఎండలకు బయట తిరగొద్దని ఆయన కోరారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు.ఈ యొక్క కార్యక్రమంలో అగ్రికల్చర్ %ూణా% తాతారావు, బూర్గంపాడు ఎమ్మార్వో ముజాహిద్,ఎంపీడీఓ, జమలరెడ్డి,బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుగ్గంపూడి కృష్ణారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మహిళ నాయకులు, యువజన నాయకులు,కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

# జై శ్రీరామ్ అంటూ మతిస్థిమితం లేని బుడగ జంగాల యువకుడిపై దాడి

– ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఖండించడం జరిగింది

తొలి అడుగు, చిన్నకోడూరు, మే 03 : సిద్దిపేట జిల్లాలోని కొమరవెల్లి మండలం వేచరేని గ్రామంలో బుడగ జంగాల యువకుడు మతిస్థిమితం కోల్పోయి బుడగ జంగాల వారు నిర్మించుకున్న ఆంజనేయ స్వామి గుడిలో దేవుడిపై తన్నడం కొట్టడం చేసినందుకు అక్కడే ఉన్న బుడగ జంగాల వారు మందలించి కొట్టడం జరిగింది సాయంకాల వేళలో ఈ విషయాన్ని తెలుసుకున్న ఆర్ఎస్ఎస్ విశ్వ హిందూ పరిషత్ బజరంగ్దళ్ సంఘ యువకులు బేడ బుడగ జంగాల యువకుడైన అజయ్ పై దాడి చేస్తూ రోడ్డుపైన కొట్టుకుంటూ బట్టలను చింపేస్తూ అసభ్య పదజాలంతో మనిషిలు సిగ్గుపడేలా ప్రవర్తించారు ప్రవర్తించడమే కాకుండా గుడి వద్ద ఉన్న గోడకి కట్టి కొట్టడం జరిగింది చట్టాన్ని చేతిలోకి తీసుకున్న ఆర్ఎస్ఎస్ విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ హిందూ మతోన్మాద శక్తిని ప్రదర్శించిన యువకుల పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మరియు హత్యా ప్రయత్నం నేరము మరియు పరువు నష్టం దావాను వేయాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చిన్నకోడూరు హెడ్ కోటర్ మండలంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చుంచు రమేష్ మాదిగ సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి జెర్రిపోతుల లక్ష్మణ్ మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు ముక్క పల్లి రాజు మాదిగ చిన్న కోడూరు మండల నాయకత్వము తదితరులు పాల్గొనడం జరిగింది.

## 11 సంవత్సరాలుగా గోదారి ఇసుకను తరలిస్తున్న బడా వ్యాపారి.

- టిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆయనదే ఇసుక.
- కోటి 30 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక పర్మిషన్లు ఎవరికోసం.?
- మణుగూరు మండల కార్యదర్శి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సత్రపల్లి సాంబశివరావు

తొలిఅడుగు, మణుగూరు, మే 03 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని సాంబాయిగూడెం, తిర్లాపురం, చిక్కుడుగుంట, రామానుంజవరం, అన్నారం, కమలాపురం, చిన్నరాయిగూడెం గ్రామాల్లో గిరిజన సొసైటీలకు కేటాయించిన ఇసుక క్వారీలను 11 సంవత్సరాల నుంచి బడా కాంట్రాక్టర్ ఇసుక రవాణా చేస్తున్నారు. ఈ బడా కాంట్రాక్టర్ గత ప్రభుత్వంలోను ఆయనదే పైచేయి ఈ ప్రభుత్వంలో కూడా ఆయనదే పైచేయి సహజ వనరులైన ఇసుక, గ్రావెల్ మణుగూరు మండలంలో ఉన్న ప్రతిదాన్ని టోకెన్ గా తోడేసుకుంటున్న బడా వ్యాపారిపై ఒక్కటంటే ఒక చర్యలు తీసుకున్న పాపాన పోలేదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సత్రపల్లి సాంబశివరావు విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తంచేశారు.మణుగూరు మండలంలో కోటి 30 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక పర్మిషన్లు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని కోట్లల్లో వ్యాపారం సాగటానికి మణుగూరు ప్రాంతం నిలయంగా మారిందని దీన్ని అధికార పార్టీలో ఒక నాయకుడు అండ ఇంత పెద్ద తప్పిదాన్నికి ఎలా పర్మిషన్లు ఇస్తారని ప్రశ్నించారు.ఇసుక తోడుకోవడానికి పర్మిషన్ ఒక్క దగ్గరైతే ఇంకొక దగ్గర తోడుతున్నారు.మనుషుల తోటి తీయాల్సింది యంత్రాల తోటి తీస్తా ఉన్నారు.గోదావరి మధ్యలో పెద్ద పెద్ద జెసిబిలతో తొడుతుంటే అధికారులు ఎలా పర్మిషన్ ఇస్తారని అధికారులకు ముడుపులు, కావాల్సిన వాళ్లకు కమిషన్లు, మణుగూరులో ఉన్నటువంటి సహజ వనరులను దోచుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.11 సంవత్సరాల నుంచి చేస్తున్న సొసైటీ ర్యాంపులు, పట్టా భూముల్లో తీసినటువంటి ఇసుకపై బడా కాంట్రాక్టర్ ర్యాంపులపై విచారణ చేయించి ఆదివాసీలను అడ్డం పెట్టుకొని



సొసైటీలను మొత్తాన్ని గుండు గుత్తగా కొనుక్కొని ఇటు గిరిజనులను అటు ప్రభుత్వాలను మోసం చేస్తూ కోట్లలో వ్యాపారం చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో చెప్పాలన్నారు. చిన్న చిన్న పొరపాట్లను భూతద్దంలో చూపించి ప్రజలపై విరుచుకుపడుతున్న అధికారులు ఇటువంటి బడా వ్యాపారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఎన్నో పత్రికలలో వ్యాసాలు ఎన్నో టీవీలలో సహజ వనరులు దోచుకొని పోతున్నారని పదేపదే చెప్పినా ప్రభుత్వం, కోటి 30 లక్షల కుబిట్ మీటర్ పర్మిషన్ ఎందుకు ఇచ్చారు అన్నదే ప్రశ్న. ఇప్పటికైనా ప్రజలు ప్రజాప్రతినిధులు మేధావి వర్గాలు ఆలోచించి రానున్న ముప్పును మన ప్రాంతంలో పసిగట్టి ఈ పర్మిషన్లు తక్షణమే రద్దు చేయాలని గిరిజన సొసైటీలకు వారి అంతట వారు స్వేచ్ఛగా ఇసుక వ్యాపారాలు చేసుకునే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. మణుగూరు బడా వ్యాపారిపై తక్షణమే చర్యలు తీసుకొని సహజ వనరులు ఒకటైన ఇసుక ఎర్రమట్టిని కాపాడాలని లేని పక్షంలో రానున్న కాలంలో గోదావరి ముప్పు విపరీతంగా మన ప్రాంతానికి ఉంటుందని హెచ్చరించారు.

## పార,గునపం చేతపట్టి మట్టి తీసిన కలెక్టర్.



తొలిఅడుగు, భద్రాద్రి కొత్తగూడెం, మే 03 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలను సందర్శించిన భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముందుగా కలెక్టర్ ను శాలువాతో సత్కరించిన ప్రిన్సిపాల్. 10 పరీక్షల్లో సత్తా చాటిన మైనార్టీ గురుకుల విద్యార్థులకు వారి అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపిన కలెక్టర్. అనంతరం పరిసర ప్రాంతాలను సున్నంగా పరిశీలించారు. ఇంకుడుగుంతలకు స్వయంగా కలెక్టర్ పార,గునపం చేతపట్టి మట్టి తవ్వి తీశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, తాసిల్దార్ ముజాహిద్దీన్, గ్రామపంచాయతీ సెక్రెటరీ బర్ల ప్రభాకర్ తో పాటు పలువురు అధికారులు ఉన్నారు.

## నెల్లుట్ల గ్రామంలో పలువురిని పరామర్శించిన తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ తాటికొండ రాజయ్య

తొలిఅడుగు, జనగామ, మే 03 : నెల్లుట్ల గ్రామ సీనియర్ ఉద్యమ నాయకులు వంగ సతీష్ ప్రమాదవశాత్తు కాలు ఫ్రాక్చర్ కావడంతో వారిని పరామర్శించడం జరిగింది అదేవిధంగా

నెల్లుట్ల గ్రామ యువజన నాయకులు ఏం డి రియాజ్ చేయి ఫ్రాక్చర్ కావడంతో వారిని పరామర్శించడం జరిగింది

చీటూరి ఎల్లయ్య యాక్సిడెంట్ తో కాలు విరగడంతో బాధపడుతున్నాడని తెలుసుకొని వారిని పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ చౌదరపల్లి శేఖర్ మండల కోఆర్డినేటర్ గండి యాదగిరి సీనియర్ నాయకులు జనుతల సుధీర్ రెడ్డి దిశా కమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మి నెల్లుట్ల గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల రాహుల్ సీనియర్ నాయకులు నల్ల లక్ష్మయ్య నల్ల మైసయ్య మారబోయిన కొమరయ్య లింగమూర్తి రాగుల మల్లికార్జున్ జగ్గం అశోక్ డికొండ నరేష్ నల్ల సుధీర్ చిటూర్ అమృత్ దామర లక్ష్మణ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




## బంగారం కొనాలనుకుంటున్నారా..?

తొలిఅడుగు,గత మూడు రోజులుగా దిగివస్తున్న బంగారం ధరలు ఈరోజు మరోసారి స్వల్పంగా తగ్గాయి. హైదరాబాద్, ఢిల్లీలో 22, 24 క్యారెట్ల బంగారం ధరలు ఇప్పుడు తగ్గుముఖం పట్టాయి. పెళ్లిళ్లు, శుభకార్యాలకు బంగారం కొనుగోలు చేయాలనుకునేవారికి కాస్త ఊరట కలిగిస్తున్నాయి పసిడి ధరలు భారతీయ మహిళలకు బంగారం అంటే ఎంత ఇష్టం ఉంటుందో చెప్పక్కర్లేదు. ధర పెరిగినా.. తగ్గినా ఏమాత్రం లెక్కచేయకుండా కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఇక ఇప్పుడు పెళ్లి సీజన్ కావడంతో శు భకార్యాల కోసం బంగారం విక్రయాలు మరింత పెరిగాయి. మరోవైపు గత కొన్ని రోజులుగా పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి. ఇటీవల బంగారం ధర లక్షకు చేరి పసిడి ప్రియులకు షాకిచ్చిన సంగతి తెలిసిందే. కానీ వారం రోజులుగా గోల్డ్ రేట్స్ నెమ్మదిగా దిగివస్తున్నాయి. నాలుగైదు రోజుల క్రితం భారీగా పడిపోయిన పసిడి ధరలు గత మూడు రోజులుగా స్వల్పంగా తగ్గుతున్నాయి. ఇప్పుడిప్పుడే దేశీయ మార్కెట్లో గోల్డ్ రేట్స్ తగ్గుముఖం పట్టాయి. దీంతో దేశంలోని పలు ప్రధాన నగరాలు ముంబై, ఢిల్లీ, హైదరాబాద్ వంటి ప్రాంతాల్లోనూ బంగారం ధరలలో మార్పులు చోటు చేసుకున్నాయి. హైదరాబాద్ మార్కెట్లో బంగారం ధరలు మరోసారి స్వల్పంగా తగ్గాయి. శుక్రవారం 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.95,510 ఉండగా..


## జెట్టి యాదమ్మ మృతిపై బీజేపీ నేత అందే బాబయ్య ప్రగాఢ సంతాపం..

తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ : బీజేపీ షాద్ నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ అందే బాబయ్య కొందుర్గు మండల కేంద్రంలో ఆకస్మికంగా మరణించిన జెట్టి యాదమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించడంతోపాటు, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. జెట్టి యాదమ్మ మృతిపట్ల బీజేపీ పార్టీ తరఫున తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని మరియు కుటుంబానికి దేవుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఈసరి సత్యం, ప్రశాంత్ మోడ్సు మధు కిరణ్ తదితరులు పాల్గొన్నారు..



## ప్రభుత్వ కళాశాల నిర్మాణానికి భారీ విరాళం

తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ : దాతల సహకారంతో నిర్మిస్తున్న షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి శనివారం కేసర్ ఇండస్ట్రీఅధినేత బంకట్ లాల్ భాటి రూ.15 లక్షల విరాళాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి అందజేశారు. ఈ సందర్భంగా బంకట్ లాల్ భాటి గారు మాట్లాడుతూ..ప్రభుత్వ కళాశాలలో చదివే పేద పిల్లలకు నాణ్యమైన విద్య అంచించాలనే ఆలోచన గొప్పదని తెలిపారు.కావున మా సంస్థ ద్వారా రూ.15 లక్షల విరాళాన్ని అందించినందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువుల కోసం దాతలు ముందుకు వచ్చి పెద్ద ఎత్తున ఆర్థిక



సహకారం అందించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాండ్ర కాశీనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## జనగామ పట్టణంలోని గిర్నిగడ్డ లోని రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టపనకు దుర్గమ్మ తల్లి పండుగ మహెూత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే డా పల్లా రాజేశ్వర్ రెడ్డి

తొలిఅడుగు, జనగామ, మే 03 : జనగామ అభివృద్ధి ప్రదాత మన ప్రియతమ నాయకుడు ఎమ్మెల్యే డా పల్లా రాజేశ్వర్ రెడ్డి గిర్నిగడ్డలోని శ్రీ రేణుక తల్లి విగ్రహ ప్రతిష్టపనకు మరియు శ్రీ శ్రీ విజయ దుర్గమ్మ పెద్దమ్మ పండుగ మహెూత్సవానికి విచ్చేసి అమ్మవారులను దర్శించుకొని గిర్నిగడ్డ ప్రాంత ప్రజలకు మరియు పండుగలకు వస్తున్న ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది..ఆ అమ్మవారుల కృపతో జనగామ ప్రాంత ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది.



# సంపాదకీయం

కొత్త పుంతలుతొక్కుతున్న అబద్ధాలు

నీ స్నేహితులను చూస్తే నువ్వెలాంటి వాడివో తెలుస్తుందన్నది ఒక లోకోక్తి. అనేక దేశాల నేతలు డోనాల్డ్ ట్రంప్ తమ జిగినీ దోస్తు అని చెప్పుకోవటం, చెట్టపట్టాల్ వేసుకొని తిరగటం తెలిసిందే. ట్రంప్ దాదాపు ప్రతి రోజూ ఎక్కడో అక్కడ మీడియాతో మాట్లాడితే, నోరు విప్పేది లేదని మోడీ భీషణ ప్రతిజ్ఞ చేసినట్టు వ్యవహరిస్తారు! ట్రంప్ పచ్చి అబద్ధాల కోరు అని చైనా తాజాగా చెబుతోంది, ఒక్క చైనాయే కాదు, అమెరికా మీడియా సైతం గతంలోనూ ఇప్పుడూ అదే చెబుతోంది. రోజూ ఎన్ని అసత్యాలు, తప్పుడు సమాచారం చెబుతున్నదీ లెక్కలు తీయటం ఒక పనిగా మారింది. తాజా అబద్ధం ఏమిటంటే చైనా అధ్యక్షుడు తనతో మాట్లాడినట్లు ట్రంప్ చెప్పాడు. ఎప్పుడు అంటే అవన్నీ మీకెందుకు మూడు నాలుగు వారాల్లో పన్నుల మీద అమెరికా ఒప్పందం చేసుకుంటుంది అన్నాడు. పన్నుల నుంచి వెనక్కు తగ్గుతున్నట్లు చైనా సంకేతం పంపింది, పూర్తి విజయం నాదే అని కూడా చెప్పుకున్నాడు. పన్నుల గురించి అమెరికాతో ఎలాంటి సంప్రదింపులు, చర్చలు జరగటం లేదని చైనా విదేశాంగ, వాణిజ్య మంత్రిత్వ శాఖలు స్పష్టం చేశాయి. అమెరికా ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నదని విమర్శించాయి. ఇక ట్రంప్ అసత్యాలు, వక్రీకరణల విషయానికి వస్తే రెండోసారి పదవీ స్వీకారం చేసిన రోజే 20 అబద్ధాలు చెప్పినట్లు మీడియా విశ్లేషించింది. తొలి నాలుగేళ్ల పదవీ కాలంలో 30,573 అబద్ధాలు చెప్పినట్లు వాషింగ్టన్ పోస్టు పత్రిక వెల్లడించింది. తొలి వంద రోజుల్లోనే 492 అబద్ధాలు, 2020లో ఓటింగ్‌కు ముందు నవంబరు రెండవ తేదీన ఒక్క రోజే 503 అవాస్తవాలు చెప్పి ఓటర్లను ఆకట్టుకొనేందుకు చూసినట్లు ఆ పత్రిక పేర్కొన్నది. నిజంగా ఒక రాజకీయ నేత అలా మాట్లాడతారా అన్న అనుమానం ఉంటే ట్రంప్, అతగాడి స్నేహితులను చూడాల్సిందే.

ట్రంప్ నోటి నుంచి సగటున రోజుకు 21 తప్పుడు సమాచారం లేదా అబద్ధాలు వెలువడినట్లు తేలింది. తొలి ఏడాదిలో రోజుకు సగటున ఆరు, రెండో ఏడాది 14, మూడో ఏడు 22, నాలుగో సంవత్సరం 39 చొప్పున, అంటే పదవీ కాలం ముగిసే వ్యవధి దగ్గరపడిన కొద్దీ అబద్ధాలు పెరిగాయి. న్యూయార్క్ విశ్వవిద్యాలయంలోని జర్నలిజం సంస్థ ఏకంగా ట్రంప్ అబద్ధాల సమాచార కేంద్రాన్నే ఏర్పాటు చేసింది. రెండోసారి తొలి రోజే రెండు ప్రసంగాలలో 20 అబద్ధాలతో ప్రారంభం అయిన తీరు చూస్తే నాలుగేళ్లలో గత రికార్డును బద్దలు కొట్టేందుకు ఎంతో కాలం పట్టదనిపిస్తోంది. ఒక ప్రధానిగా నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ఎవరికైనా అభినందనలు తెలపటం ఒక సంప్రదాయం, కానీ అబద్ధాల కోరు ట్రంప్‌ను నా స్నేహితుడు అంటూ మోడీ సందేశాలు పంపారు. వివిధ సందర్భాలలో వర్ణించారు కూడా. రాజకీయాల పుట్టుకతోనే అబద్ధాలు కూడా వెంట వచ్చాయిగానీ ఇటీవలి కాలంలో కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఎవరు అవునన్నా కాదన్నా వాటికి డోనాల్డ్ ట్రంప్, అతగాడి బాటలో నడిచే వారు నిష్ణాతులుగా మారారు. అతగాడిని చూసి ఉత్తేజం, ఉత్సాహం పొంది ప్రపంచంలో అనేక దేశాల అధ్యక్షులు లేదా ప్రధానులు కూడా సిగ్గూ ఎగ్గూ లేకుండా అవాస్తవాలు, అసత్యాలు, వక్రీకరణలకు పాల్పడుతున్నట్లు కనిపిస్తోంది. రాజకీయ నాయకుడంటే ఒపీనియన్స్ (అభిప్రాయాలు) మారుస్తూ ఉండాలని గురజాడ చురక అంటించారు. ఆయనే ఇప్పుడు బతికి ఉంటే అబద్ధాలు చెప్పని వాడు రాజకీయ నేత కానే కాదని గిరీశం చేత చెప్పించి ఉండేవారు. జర్నలిస్టులు వార్తలను సేకరించే పనిలో భాగంగా నేతల మాటల్లో అబద్ధాలు ఎన్ని ఉన్నాయో ఎత్తి చూపే పని భారం వారి మీద పడిందంటే అతిశయోక్తి కాదు. ఫ్యాక్ట్ చెక్ పేరుతో కొన్ని సంస్థలు ప్రత్యేకంగా సిబ్బందినే నియమించాయి. ట్రంప్ రెండవసారి జనవరి 20న పదవిని చేపట్టి వందవ రోజు పూర్తి చేసుకొనేందుకు ముందుకు పోతున్నాడు. ఈ లోగానే మీడియాను అణచివేసేందుకు కూడా పూనుకున్నాడు. సరిహద్దులు లేని రిపోర్టర్లు అనే సంస్థ పత్రికా స్వేచ్ఛ మీద రాజ్యాంగేతర దాడి ఎలా జరుగుతున్నదో వివరించింది. ఆరోగ్యం, నేరాల వంటి సమాచారం తెలుసుకొనేందుకు వీలు కల్పించే ప్రభుత్వ సంస్థల వెబ్‌సైట్ల నుంచి ఎనిమిదివేల పేజీలను ప్రభుత్వం తొలగించింది. జనాలు, మీడియాకు సమాచారం అందకుండా చేయటం తప్ప ఇది మరొకటి కాదు. ప్రభుత్వం నిర్వహించే 180 రేడియో స్టేషన్లను మూసివేసేందుకు గాను వాటికి అందచేస్తున్న 110 కోట్ల డాలర్ల నిధులు నిలిపివేయాలని పార్లమెంట్‌ను కోరాడు. దీనివలన గ్రామీణ, సుదూర ప్రాంతాల వారికి వాటి సేవలు నిలిచిపోతాయి. ప్రభుత్వ రంగంలోని మీడియాకు ప్రతి ఏటా సగటున ఒక పౌరుడు చెల్లిస్తున్న మొత్తం కేవలం 1.6 డాలర్లు మాత్రమే. ఫిబ్రవరి 11వ తేదీ నుంచి అధ్యక్ష భవన వార్తలను సేకరించకుండా అసోసియేటెడ్ ప్రెస్(ఏపి) సంస్థ విలేకర్లను నిషేధించారు. మెక్సికో గల్ఫ్ పేరును అమెరికా గల్ఫ్ అని మార్చినప్పటికీ ఆ సంస్థ తన వార్తలో పాత పేరునే వినియోగిస్తుండటమే దీనికి కారణం. ఏప్రిల్ 9న ఒక కోర్టు ఈ నిషేధం ఎత్తివేయాలని ఆదేశించినప్పటికీ ఖాతరు చేయటం లేదు. తన స్వంత సామాజిక మాధ్యమం ట్రూత్ ద్వారా 64 సార్లు మీడియా మీద అవమానకరమైన వ్యాఖ్యలు చేశాడు. 2021 జనవరి ఆరున కాపిటోల్ వద్ద జర్నలిస్టులపై దాడి చేసిన కేసులో శిక్షలు పడిన తన అనుచరులైన 13 మంది గూండాలను క్షమాభిక్ష పేరుతో విడుదల చేశాడు. మీడియా సంస్థలను వేధించేందుకు ఆరు కంపెనీలపై విచారణకు ఆదేశించాడు. ప్రాజెక్టు 2025 పేరుతో ట్రంప్ ఎజెండాకు రూపకల్పన చేసిన బ్రెండన్ కార్, మీడియా నియంత్రణ కమిషన్ చైర్మన్‌ను చేసిన తరువాత ట్రంప్ గురించి విమర్శనాత్మక వార్తలను అందించే సిబిఎస్, ఎబిసి, ఎన్‌బిసి, ఎన్‌పిఆర్, పిబిఎస్, కాలిఫోర్నియా టెలివిజన్‌లపై విచారణ పేరుతో వేధింపులకు పూనుకున్నాడు. నాలుగు సంస్థలపై ట్రంప్ వ్యక్తిగతంగా పరువునష్టం కేసులు వేశాడు. ఇక కమ్యూనిజానికి, తమను వ్యతిరేకించే దేశాల గురించి తప్పుడు ప్రచారం చేసేందుకు అమెరికా ప్రభుత్వం యుఎస్ ఏజన్సీ ఫర్ గ్లోబల్ మీడియా అనే సంస్థను దశాబ్దాల క్రితమే ఏర్పాటు చేసింది. తరువాత మీడియా పెద్ద ఎత్తున విస్తరించి అలాంటి ప్రచారం చేసేందుకు వాటితో పెద్దగా అవసరం లేకపోయింది. అందుకే అది నిర్వహించే రేడియో, టీవీ సేవలను నిలిపివేయాలని ప్రభుత్వం నిధులను నిలిపివేసింది. విలేకర్లను సెలవుపై వెళ్లాలని కోరారు. ఈ సంస్థ ద్వారా నిర్వహించే వాయిస్ ఆఫ్ అమెరికా, రేడియో ఫ్రీ ఆసియా, యూరోప్ లిబర్టీ వంటి వాటిలో కమ్యూనిస్టు, ప్రజాస్వామ్య వ్యతిరేక వార్తలను ప్రచారం చేస్తున్నారు. అవి ఎంతగా రెచ్చగొట్టినా అమెరికా పాలక వర్గానికి వచ్చిన మేలేమీ లేకపోవటంతో ట్రంప్ వాటికి నిధులు నిలిపివేశాడు. ఈ చర్య వలన మూడున్నర వేల మందికి పైగా జర్నలిస్టులు, ఇతర సిబ్బంది ఉపాధి కోల్పోనున్నారు. ఈ సంస్థలలో పని చేస్తూ తప్పుడు వార్తలను ప్రచారం చేసిన జర్నలిస్టులలో విదేశాలకు చెందిన 84 మందిని స్వదేశాలకు పంపాలని నిర్ణయించింది. అయితే వారిలో అనేక మందిని ఆయా దేశాలు కేసులు పెట్టి జైలు పాలు చేసే అవకాశం ఉందట. కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారం చేసేందుకు వివిధ దేశాలలో ప్రైవేటు టీవీలు, పత్రికలకు, కొందరు జర్నలిస్టులకు సిఐఏ, ఇతర సంస్థల ద్వారా పెద్ద ఎత్తున నిధులు అందచేస్తున్న సంగతి తెలిసిందే

# కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపాలి



తొలిఅడుగు, హుజురాబాద్, మే 03 : మానవ హక్కుల వేదిక సదస్సులో శాంతి చర్చల కమిటీ చైర్మన్ జస్టిస్ చంద్రకుమార్ మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో జమ్మికుంట వినాయక గార్డెన్స్ లో ఉదయం పది గంటల నుండి శాంతి చర్చలను కోరుతూ సదస్సు జరిగింది. శాంతి చర్చల కమిటీ చైర్మన్ జస్టిస్ చంద్రకుమార్ ముఖ్యఅతిథిగా హాజరైన ఈ సభలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు విద్యా, ఉద్యోగ, ప్రజా సంఘాల నాయకులు, శాంతికాముకులు పాల్గొని కేంద్ర ప్రభుత్వం వెంటనే కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఉద్ఘటించారు. మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ తిరుపతయ్య అధ్యక్షత వహించిన ఈ సదస్సులో విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ గారు మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలైనా, రాజ్యాంగం అమలై 75 సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా ప్రజలకు కల్తీ లేని ఆహారము, నీరు, గాలి దొరికే పరిస్థితి లేదన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఆదివాసులకు రాజ్యాంగం ప్రత్యేక హక్కులను కల్పించిందని, ఆ హక్కుల ప్రకారం వారు స్వయంపాలన అధికారం కలిగి ఉంటారని అన్నారు. అటువంటి గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వం ఏ పని చేపట్టదలిచినా వారి నిర్ణయానికి వ్యతిరేకంగా చేసే అధికారం లేదన్నారు. అయినప్పటికీ వాటిని స్వయంగా ప్రభుత్వమే ఉల్లంఘిస్తూ ఆదివాసుల హక్కులకు విఘాతం కలిగించటం ప్రజాస్వామ్య బద్ధం కాదన్నారు. రాజ్యాంగం ప్రజలందరికీ గౌరవ ప్రదమైన జీవించే హక్కును వాగ్దానం చేసింది. అది ఆదివాసులకు, మావోయిస్టులకు, పోలీస్ వారికీ అందరికీ వర్తిస్తుంది. మేం శాంతి చర్చల కమిటీగా ఏర్పడి మావోయిస్టులకూ, కేంద్ర ప్రభుత్వానికీ హింసను విడనాడాలని విజ్ఞప్తి చేశాం. మావోయిస్టులు ఒక వారం వ్యవధిలో స్పందించి, మా వైపునుండి తుపాకులు వినియోగించమని, చర్చల ద్వారా శాంతి ఏర్పడటానికి కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. మేము తుపాకులు వాడం, చర్చలకు సిద్ధంగా ఉన్నామని మావోయిస్టులు ప్రకటించి, నెల రోజుల నుండి వారు దానికి కట్టుబడి ఉంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం వారిని చుట్టుముట్టి చంపి వేయటానికి మరిన్ని బలగాలను పంపటం ఏ రకంగానూ ధర్మం కాదన్నారు. అది రాజ్యాంగ ధర్మం కాదు, నైతిక ధర్మం కాదు, ఆధ్యాత్మిక ధర్మం కూడా కాదన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి, వెంటనే కాల్పుల విరమణ ప్రకటించి, బేషరతుగా మావోయిస్టులతో చర్చలు జరపాలన్నారు. చర్చల సమయంలో మీరు ఏ రకమైన షరతులైనా పెట్టండి, కానీ చర్చలకు ముందు షరతులు పెట్టడం భావ్యం కాదన్నారు. వెంటనే కర్రెగుట్టలలో చత్తీస్ ఘడ్ లో మోహరించిన బలగాలను మావోయిస్టులను చంపటానికి పంపకూడదని, చర్చల ప్రక్రియను ప్రారంభించాలని అందుకోసం ప్రజలు ప్రజాస్వామికవాదులు తమ గొంతును విప్పాలని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా వాటి రాజకీయ వైఖరులకు అతీతంగా ఈ సమస్యను శాంతియుతంగా మానవీయ మార్గంలో పరిష్కరించడానికి తమ వంతుగా కృషి చేయాలని అన్నారు. సదస్సులో ఈ అంశాలనే తీర్మానాల రూపంలో ప్రవేశపెట్టారు. సదస్సులో కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశిని కోటి, మొలుగురు సదయ్య, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పింగళి రమేష్, తక్కలపల్లి రాజేశ్వరరావు, పొడేటి రామస్వామి, మాజీ జెడ్పి చైర్ పర్సన్ కనుమల్ల విజయ, సిపిఐ ఎం నాయకులు వాసుదేవరెడ్డి, మానవ హక్కుల వేదిక నాయకులు బదావత్ రాజు, టి హరికృష్ణ, పందిళ్ళ రంజిత్ కుమార్ లు, తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు గుంటి సామ్రాజ్యం, మోహన్ లు, బి ఎస్ పి నాయకులు దొడ్డే సమ్మయ్య, డిటిఎఫ్ నాయకులు ఆవాల నరహరి, విద్యావేత్త పుల్లూరు సంపత్ రావు మరియు విద్యార్థి సంఘ నాయకులు సజ్జు, ఇమ్రాన్ ఆవాల హరిబాబు గార్లు, శిరీష , స్రవంతి మొదలగు వారు మాట్లాడారు. సదస్సుకు పెద్ద ఎత్తున ప్రతినిధులు హాజరయ్యారు.

# హుజురాబాద్ లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత,నిర్మాణ సన్నాహక సమావేశం...





తొలిఅడుగు, హుజురాబాద్, మే 03 : కార్యకర్తలను కాపడుకుంటాం..- కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు..- హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పరిశీలకులు నమిండ్ల శ్రీనివాస్,రఘునాథ్ రెడ్డి,నియోజకవర్గ భాద్యుడు ప్రణవ్.

పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని రాబోయే రోజుల్లో ప్రతి కార్యకర్తకి సముచిత స్థానం కల్పిస్తామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పరిశీలకులుగా వచ్చిన నమిండ్ల శ్రీనివాస్,రఘునాథ్ రెడ్డి తెలిపారు.శనివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని సాయి రూప గార్డెన్స్ లో హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ నిర్మాణ,సంస్థాగత సమావేశానికి వారు హాజరయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణప్రదేశ్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయిలో ఈ సమావేశాలు నిర్వహిస్తున్నామని,కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తుందని పార్టీని నిర్మాణ పరంగా ఏ విధంగా అభివృద్ధి చేయాలి,సంస్థాగతంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో కార్యకర్తలకు వివరించారు.గడచిన కాలంలో ఎంపీ,ఎమ్మెల్సీ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గ కార్యకర్తల కృషి ఫలితంగా మంచి ఫలితాలు సాధిస్తుందని ఇదే విధానాన్ని కొనసాగిస్తూ కార్యకర్తలు మరింత కష్టపడి పార్టీ అభివృద్ధి కృషి చేయాలని ప్రణవ్ కోరారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి,భగవాన్ రెడ్డి,అన్ని మండలాల అధ్యక్షులు,పట్టణ అధ్యక్షులు,మహిళా పట్టణ,మండల అధ్యక్షురాలు, మార్కెట్ కమిటీ చైర్మన్లు,డైరెక్టర్లు,ఇళ్ళంధకుంట,హా నుమాన్ దేవాలయాల చైర్మన్లు,డైరెక్టర్లు, సొసైటీ చైర్మెన్లు,యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్యుఐ,బ్లాక్ కాంగ్రెస్,కాంగ్రెస్ సేవాదళ్,సోషల్ మీడియా ఇంచార్జిలు,అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జమ్మికుంట నూతన తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన సి హెచ్ రాజు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం



తొలిఅడుగు, హుజురాబాద్, మే 03 : జమ్మికుంట మండల నూతన తహసీల్దారు గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ రాజును శనివారం రోజున స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అర్థి మరియు దాడ్వాయిల సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే రైతు సోదరులు ప్రజలు వారి సమస్యల పట్ల అలసత్వం లేకుండా తక్షణమే పరిష్కరించాలని తహసిల్దార్ రాజును కోరారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొడ్డ శ్యాం కుమార్ కందాల తిరుపతి అర్థిదారులు మర్రి రాంరెడ్డి ఎగిత అశోక్ మర్రి తిరుపతి గుత్తి కుమార్ గౌడ శ్రీనివాస్ కొండారి రవీందర్ సతీష్ శ్రీనివాస్ మోహన్ పాపిరెడ్డి అర్థిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన జాతికి విజయ్ దేవరకొండ క్షమాపణ చెప్పాలి..

**- విజయ్ దేవరకొండ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి..**

**- గిరిజన యువనేత ఆకాష్ నాయక్..**




తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ : గిరిజనుల ఆత్మగౌరాణి కించపరిచే వ్యాఖ్యలు చేసిన సినీ నటుడు విజయ్ దేవరకొండపై చర్యలు తీసుకోవాలి. 26-04-2025 జరిగిన, రెట్రో' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్లో విజయ్ దేవరకొండ చేసిన వ్యాఖ్యలు గిరిజనుల మనోభావాలను తీవ్రంగా దెబ్బ తీసే విధంగా వ్యాఖ్యలు చేయడంపై గిరిజనులు విజయ్ దేవరకొండ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 500 సంవత్సరాల క్రితం వారు బుద్ధి లేకుండా కొట్టుకున్నారు అనే వ్యాఖ్యాలతో మాట్లాడటం అసహ్యకరమైనది, హేయమైనది. ఈ వ్యాఖ్యలు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం శిక్షర్హమైనవి. ఈరోజు గిరిజన నాయకులు జిల్లెడు చౌదరిగూడ మండలం పోలీస్ స్టేషన్లో విజయ్ దేవరకొండపై చౌదరిగుడా మండల ఎస్ఐ విజయ్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. తక్షణమే విజయ్ దేవరకొండపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి విచారణ జరిపించి గిరిజనులకు క్షమాపణ అడగాలని డిమాండ్ చేస్తూ గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ పాదాల మీద పడి క్షమాపణ అడగాలని గిరిజన నాయకులు డిమాండ్ చేశారు...

# శ్రీ వీర హనుమాన్ శోభాయాత్ర గోడపత్రిక ఆవిష్కరణ..

మఠం రాచయ్య చేతుల మీదుగా శోభాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ..



తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ : విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్ దళ్ సాధునగర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మే 22న జరగనున్న శ్రీ వీర హనుమాన్ శోభాయాత్ర గోడపత్రికను శివమారుతి గీతా అయ్యప్ప మందిరం ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలమూరు విభాగ్ సహా కార్యదర్శి మఠం రాచయ్య గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమంతుని భక్తి, ధైర్యం, సేవా శక్తి ప్రతి యువతకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. హిందూ సాంస్కృతిక వారసత్వాన్ని తరతరాలకు అందించడమే ఇలాంటి శోభాయాత్రల ఉద్దేశమనిపేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ జిల్లా సురక్ష ప్రముఖ్ ప్యాట్ వంశీ, ప్రఖండ ప్రముఖ్ రోళ్ల గిరి, విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు బిజినెపల్లి రంగయ్య, కార్యదర్శి బాల బ్రహ్మ చారి, షాద్నగర్ నగర %ఎన్రూ% అధ్యక్షులు ఎముల సందీప్, కార్యదర్శి వద్యాల రుషికేష్, కోశాధికారి దిలీప్ రెడ్డి, పసులది హన్మంత్ రెడ్డి, హిందూ వాహిని ప్రతినిధులు చెట్ల వెంకటేష్, గుడాల రమేష్, అమ్మాపూరం శేఖర్, పశులేటి శ్రవణ్, కోట జనార్దన్, కాసోజీ శివ పాల్గొన్నారు. అలాగే యువ నాయకులు పబ్బతి మధుసూదన్ రెడ్డి, కాట సుధీర్, గజేందర్, సాయి కిరణ్ తదితరులు, బజరంగ్ దళ్ మరియు హిందూ వాహిని కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కులగణన హామీకి మద్దతుగా మోదీకి పాలాభిషేకం..

**- బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మోదీ చిత్రపటానికి ఘన పాలాభిషేకం..**



తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ : ఈరోజు బీజేపీ పట్టణ అధ్యక్షులు హరి భూషణ్ పటేల్ ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కులగణన చేస్తామని హామీ ఇచ్చినందున దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమం షాద్ నగర్ మున్సిపాలిటీలోని 9వ వార్డు లో ఈడెన్ ప్లాజా ముందు, 8వ వార్డు ఆర్టీసీ కాలనీ లో,4వ వార్డు చటానపల్లి రైల్వే గేట్ దగ్గర, జానంపేట గాంధీ విగ్రహం దగ్గర షాద్ నగర్ ముఖ్య కూడలి లో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ మల్చల మురళి మాట్లాడుతూ దేశాన్ని గర్వంగా తీసుకెళ్తున్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం మన దేశంలో ఎన్నో దశాబ్దాలుగా పేదలు, ఓబీసీలు, ఎస్సీలు, ఎస్టీలు ు అన్నివర్గాలు అసలు ఎన్ని మంది ఉన్నారో తెలియకపోవడం మనకే కాదు, దేశ రాజ్యాంగానికే అవమానం. ఈ పరిస్థితిని మార్చాలంటే కచ్చితమైన కుల గణన అవసరం. మిత్రులారా, కాంగ్రెస్, ఇతర ప్రాంతీయ పార్టీలు కేవలం ఓటు కోసం వెనుకబడిన వర్గాల పేరు వాడాయి. కానీ మోదీ మాత్రం నమ్మకంగా, హక్కుల సాధన కోసం కృషి చేస్తున్నారు. దేశం మొత్తం మీద ఒక సామాజిక న్యాయ యుగాన్ని తీసుకురావాలనే సంకల్పంతోనే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. మనం చెప్పుకోవాలి దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా ఒక ప్రధాని, పార్లమెంటు మట్లాడుతున్న సమయంలో కుల గణన చేస్తాం" అని స్పష్టంగా హామీ ఇచ్చాడు. ఇది మాటకే పరిమితం కాదు. మోదీ హామీ ఇచ్చిన ప్రతి విషయాన్ని అమలు చేశారు. ఈ కుల గణన ద్వారా కేంద్రం నిత్యహక్కులు పొందని వర్గాల పరిస్థితిని అర్థం చేసుకుని, తగిన విధంగా పాలనా విధానాలు రూపొందించగలదు. ఇది తాత్కాలిక గణన కాదు. ఇది సామాజికంగా వెనుకబడిన వారికి శాశ్వత న్యాయం చేసే మార్గం. ఈ కార్యక్రమం ద్వారా మనం చూపాలనుకున్నది ఒకే విషయం మోదీకి మా సంఘీభావం, మేమూ ఈ మహాయజ్ఞంలో భాగమవుతున్నాం అన్నదే. ప్రతి ఓబీసీ యువకుడు, ప్రతి బీజేవైఎం కార్యకర్త, ప్రతి బీజేపీ నాయకుడు ఈ ఆశయంతో ముందుకు పోవాలి. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ప్యాట అశోక్, వంశీకృష్ణ, మండల అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చెట్ల వెంకటేష్ ఓబీసీ మచ్చ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ చారి, సుధాకర్ అప్ప, పట్టణ ప్రధాన కార్యదర్శి జంబుల నరసింహ, మల్చలం రాము, పసిలోటి శ్రావణ్, శివశంకర్, గజ్జల ప్రవీణ్, బాల్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి,సందీప్ యాదవ్,కొంకళ్ళ మణికంఠ, లింగారం సాయి గౌడ్,గటోజ్ విజయ్ సురేష్ ఆంజనేయులు రాజు, శ్రీనాథ్, శ్రీహరి, రామకృష్ణ వంశీ రాజు, గోపి, శ్రీకాంత్, రవి మరియు బిజెపి నాయకులు మోడీ అభిమాను లు తదితరులు పాల్గొనడం జరిగింది..

# ఫీల్డ్ అసిస్టెంట్ల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి..

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్..**



తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ : మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో. గ్రామీణ ప్రాంతంలో ఉపాధి కూలీలకు రోజువారి హాజరు మరియు కొలతలు వివరాలు తీసుకున్న. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల నాలుగు నెలల పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం షాద్నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నాడు షాద్నగర్ ఆర్డీవో అధికారికి విన్నవించారు ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ మాట్లాడుతూ. ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు రాకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు వాళ్లకి జీతాలు రాకపోవడంతో ఉపాధి కార్మికులకు పని కూడా చూపెట్టలేకపోతున్నారు కాబట్టి వెంటనే ప్రభుత్వం స్పందించి వారి జీతాలను వెంటనే వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం 18000 ఇచ్చి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం. ఉద్యోగ భద్రత కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్ల అర్హతను బట్టి ప్రమోషన్లు కల్పించాలని లేనిచో ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు కార్మికులు అందరు కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం నాయకులు రత్నం. యాదయ్య. కృష్ణయ్య శ్రీనివాస్. శంకర్. కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు..

# పత్రికా స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికి ఊపిరిలాంటిది - అన్నం ప్రవీణ్ కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు.



తొలిఅడుగు, హుజురాబాద్, మే 03 : ప్రజాస్వామ్య భారతదేశంలో మీడియా పాత్ర చాలా కీలకం. ఇది ప్రజాస్వామ్యంలో నాలుగవ స్థంభం. ప్రజలకు మరియు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందిస్తూ, నిష్పక్షపాతంగా వృత్తి నిబద్ధతతో పని చేసే జర్నలిస్టులకు ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం సందర్భంగా పాత్రికేయ సోదర సోదరీమణులందరికీ శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేస్తున్న. ప్రెస్ లేదా మాధ్యమాలు ప్రజలకూ, ప్రభుత్వానికీ మధ్య వారధిగా పని చేస్తుంది. ప్రజల సమస్యలు, అభిప్రాయాలు ప్రభుత్వానికి తెలియజేయడం, ప్రభుత్వ చర్యలను ప్రజలకు వివరించడం బాధ్యతగా చేస్తుంది. మీడియా ప్రజల్లో చైతన్యం కలిగించడంలో, అవినీతిని బయట పెట్టడంలో, ప్రజాస్వామ్యాన్ని బలపర్చడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. జాతీయ చైతన్యం, సమగ్రతకు తోడ్పాటు అందిస్తూ, సామాజిక బాధ్యత వైపు సమాజాన్ని నడిపిస్తుంది. మీడియా ప్రతీ రంగంలో కీలక భూమిక పోషిస్తూ జ్ఞానాన్ని పెంచుతుంది. వివిధ అంశాలపై డాక్యుమెంటరీలు, న్యూస్ స్పెషల్స్ ద్వారా ప్రజలకు విజ్ఞానం అందుతుంది. ప్రజల మెరుగైన జీవితం కోసం దీనిని సద్వినియోగం చేసుకోవాలి. పత్రికా స్వేచ్ఛ వర్ధిల్లాలి, ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికలు ఎటువంటి ఒత్తిడికి గురి కాకుండా నిజాన్ని నిర్భయంగా ప్రజలకు తెలియజేసే స్వేచ్ఛను కలిగి ఉన్నాయి. స్వతంత్రంగా పనిచేసే హక్కును కలిగి ఉన్నాయి. ప్రజలకు నిజాన్ని నిజాయితీతో అందించాలి. నిజాన్ని నిర్భయంగా ధైర్యంగా చెప్పడమే స్వేచ్ఛా. నిజాయితీ, బాధ్యత, నైతికత మీడియా వ్యవస్థకు పునాది. పత్రికా స్వేచ్ఛను పరిరక్షించటం మన సమాజ బాధ్యత అని తెలియజేస్తున్నా.

# ప్యాట జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో చౌదరిగూడ మండలంలో మహిళా నాయకత్వానికి బలమైన పునాది

– పోరాడుదాం బీసీ ల రాజ్యం సాధించేంత వరకు..




తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ : చౌదరిగూడ మండలం గాలిగూడ గ్రామంలో బీసీ సేన చౌదరిగూడ మండల మహిళా మండల అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో వార్డుల వారిగా మహిళా కమిటీలను నియమించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ ముదిరాజ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ జిల్లా యువత అధ్యక్షులు శివ జిల్లా నాయకులు సదర్ శ్రీను అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్పా ,అసెంబ్లీ మహిళా అధ్యక్షులు వరలక్ష్మి అసెంబ్లీ మహిళా కన్వీనర్ చెరుకు మమత పరుఖ్ నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్ పరుఖ్ నగర్ మహిళా అధ్యక్షులు జలజ టౌన్ మహిళా అధ్యక్షులు భాగ్యలక్ష్మి గారు నాయకులు స్రవంతి తదితరులు హాజరై మాట్లాడుతూ మా చౌదరిగూడ మండలంలో, గాలిగూడ గ్రామంలో జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమానికి హాజరై ఉన్న ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక అభినందనలు. ప్రత్యేకించి ఈ కార్యక్రమాన్ని సమర్ధంగా నిర్వహించిన మా బీసీ సేన మహిళా మండల అధ్యక్షురాలు శ్రీమతి ప్యాట జయ శ్రీకాంత్ కి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.బీసీల హక్కులుఇవి మాకు ఎవరు బహుమానం ఇచ్చింది కాదు. ఇవి మా కష్టంతో, పోరాటంతో సంపాదించుకున్న హక్కులు. అనేక దశాబ్దాలుగా బీసీ వర్గాలు దేశాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషించాయి. కానీ రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా బలహీనంగా ఉండేలా చేస్తున్న యవస్తాను మార్చడం కోసం బీసీ సేన ఏర్పడింది.ఈరోజు మనం మహిళా కమిటీలను నియమించడం ఒక చిన్న కార్యక్రమం కాదు %-% ఇది ఒక పెద్ద మార్పు దిశగా తీసుకున్న తొలి అడుగు. మహిళల పాత్ర ఇప్పుడు మరింత కీలకం అయింది. ప్రతి ఇంటిలో, ప్రతి కాలనీలో, ప్రతి వాడలో బీసీ మహిళలు నడిపించే సంఘటనలు మనం చూడాలి.నాయకత్వం అణగారిన వర్గాల నుండి రావాలి. మన బీసీ యువత, మహిళలు రాజకీయాల్లోకి రావాలి. ఇవాళ ఏర్పడిన కమిటీలను చూస్తే గర్వంగా ఉంది. మీరు ఒక్కొక్కరు ఓ పిల్లర్ లాంటి నాయకురాలు కావాలి. ప్రతి బీసీ ఇంటికి మీరు సపోర్ట్ కావాలి. ఈ పోరాటం మనకోసం కాదు, మన తరువాతి తరం కోసం. నేడు మీరు చూపిన నాయకత్వం, రేపు ఈ గ్రామం మారడానికి కారణం అవుతుంది..

# ఇక అమెరికాలో మేడ్ ఇన్ ఇండియా ఐఫోన్లే

తొలి అడుగు అమెరికా మార్కెట్లో ఇకపై మేడ్ ఇన్ ఇండియా ఐఫోన్లే ఎక్కువగా దర్శనమివ్వనున్నాయి. ఈ ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో అమెరికాలో విక్రయించే ఐఫోన్లలో అధిక వాటా భారత్ నుంచి దిగుమతి చేసుకోనున్నట్లు యాపిల్ సీఈఓ టిమ్‌కుక్ వెల్లడించారు. అమెరికాలో విక్రయించే అధిక శాతం ఐప్యాడ్, మ్యాక్, యాపిల్ వాట్, ఎయిర్‌పాడ్స్‌ను వియత్నాం ప్లాంట్ల నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇతర మార్కెట్లలో విక్రయించే ఐఫోన్లను మాత్రం చైనా నుంచి సమీకరించనున్నట్లు ఈ మార్చితో ముగిసిన రెండో త్రైమాసిక ఫలితాల విడుదల అనంతరం అనలిస్ట్ కాల్ కాన్ఫరెన్స్‌లో ఆయన స్పష్టం చేశారు. ట్రంప్ సుంకాల అనిశ్చితి నేపథ్యంలో యాపిల్ ఈ నిర్ణయం తీసుకుంది. సుంకాలతో జూన్ క్వార్టర్‌లో 90 కోట్ల డాలర్ల (రూ. 7,650 కోట్లు) మేర భారం పడవచ్చని కంపెనీ అంచనా వేసింది. యాపిల్ అక్టోబరు నుంచి తదుపరి సెప్టెంబరు వరకు ఆర్థిక సంవత్సరంగా పరిగణిస్తుంది. ఎస్ అండ్ పీ గ్లోబల్ అధ్యయన నివేదిక ప్రకారం.. యాపిల్ గత ఏడాది అమెరికా మార్కెట్లో 7.59 కోట్ల ఐఫోన్లను విక్రయించింది. భారత్‌లో తయారవుతున్న యాపిల్ ఐఫోన్లలో అధిక శాతం అమెరికాకే ఎగుమతవుతున్నాయి. ఈ ఫిబ్రవరి 28తో ముగిసిన మూడు నెలల్లో మన ఐఫోన్ల ఎగుమతుల్లో అమెరికా వాటా 81.9 శాతంగా ఉంది. మార్చిలో ఇది 97.6 శాతానికి పెరిగింది

# జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ల పెళ్లి రోజు సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించిన అర్తి దారులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు

తొలిఅడుగు, హుజురాబాద్, మే 03 : జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ల పెళ్ళిరోజు సందర్భంగా స్థానిక కాటన్ మార్కెట్ కార్యాలయంలో కరీంనగర్ జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి యం. డి. షాబోద్దీన్ మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్. రాజా అర్తి దారుల, హమాలీ, దాడువై ల సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మార్కెట్ కమిటీ డైరక్టర్లు దొడ్డ శ్యామ్ కుమార్ కందాల తిరుపతి అర్తి దారులు మర్రి రాంరెడ్డి ఎగిత అశోక్ మర్రి తిరుపతి గుత్తి కుమార్ గౌడ శ్రీనివాస్ కొడారి రవీందర్ సతీష్ శ్రీనివాస్ మోహన్ పాపిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల సాంబశివరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు యువజన కాంగ్రెస్ మడిపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు ల్యాదల వెంకటేష్ అర్తి దారులు, మార్కెట్ కమిటీ ఆఫీస్ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా శాలువలతో సత్కరించి కేక్ కట్ చేసి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



# సమస్యలు పరిష్కరించకుంటే పోరాటమే మా బాట

- జర్నలిస్టులకు మేలు జరిగేది టీయూడబ్ల్యూజే తోనే
- పనిచేసే ప్రతి జర్నలిస్ట్ కు అక్రిడేషన్..
- రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ

హైదరాబాద్ / తొలిఅడుగు : రాష్ట్రంలోనే అతి పెద్ద జర్నలిస్టుల సంఘంగా టీయూడబ్ల్యూజే నిరంతరం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే-ఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ స్పష్టం చేశారు. జర్నలిస్టుల పక్షపాతిగా నిలబడి,వారి సంక్షేమం కోసం నిస్వార్థంగా పోరాడే శక్తి కేవలం తమ సంఘానికే ఉందని, గత 65 యేండ్ల నుండి జర్నలిస్టులకు మేలు చేస్తుండడం వల్లే ఈ సంఘాన్ని విశ్వసిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే-ఐజేయు మొదటి కార్యవర్గ సమావేశం అధ్యక్షుడు ఎండి సలీమ్ పాషా అధ్యక్షతన ఎల్ బీ నగర్ లో శనివారం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి తో కలిసి విరహత్ అలీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విరహత్ అలీ మాట్లాడుతూ రాష్ట్రంలోనే రంగారెడ్డి జిల్లాలో యూనియన్ బలోపేతంగా ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టులు పొందుతున్న సౌకర్యాలన్నీ ఉమ్మడి రాష్ట్రంలో తమ సంఘం సాధించినవేనని, గత పదేళ్ల కాలంలో జర్నలిస్టులకు ఆశించిన ప్రయోజనాలేమి లేవని విరాహత్ విచారం వ్యక్తం చేశారు. ఓ వైపు మీడియా సంస్థలకు బాసటగా నిలిచి, మీడియా స్వేచ్ఛను పరిరక్షిస్తూనే, మరోవైపు జర్నలిస్టుల గొంతుకగా నిలబడి, వారి హక్కుల సాధనకై నిరంతరం పోరాటాలు చేస్తున్నామని ఆయన తెలిపారు. నాటి నుండి నేటి వరకు తమ సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా పనిచేయలేదని, ఏ ప్రభుత్వానికి వత్తాసు పలకలేదని, జర్నలిస్టుల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాడుతుందన్నారు. నేడు ప్రజల్లో మీడియా పట్ల విశ్వాసం సన్నగిల్లిపోవడానికి కారణాలను విశ్లేషించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీనిపై తమ సంఘం ప్రత్యేక దృష్టి సారించినట్లు విరాహత్ స్పష్టం చేశారు. పవిత్రమైన జర్నలిజం వృత్తిని అవిత్రం చేసే శక్తులకు తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు.అక్రిడేషన్ కార్డులు మరోసారి పొడిగింపు ఉండదని, జూన్ నెలలో ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు.కోర్టు కేసుల వల్ల కొంత సమయం పట్టిందని కమిటీ వేసి ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చినట్లు త్వరలో జిల్లా, రాష్ట్ర స్థాయి అక్రిడేషన్ కమిటీ లు వేయనున్నట్లు విరహత్ అలీ పేర్కొన్నారు.

యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విలువలతో కూడిన జర్నలిజాన్ని తమ సంఘం ప్రోత్సహిస్తుందని చెప్పారు. తమ సంఘానికి ఉన్న సుదీర్ఘ పోరాటాల చరిత్ర, హక్కుల సాధనతోనే రాష్ట్రంలో వేలాది జర్నలిస్టుల విశ్వాసాన్ని, అదరాభిమానాల్ని చూరగొంటున్నట్లు ఆయన తెలిపారు..సమస్యల పరిష్కారం కోసం త్వరలో జిల్లా ఇంచార్జ్ మంత్రి,అధికార,ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు వినతి




పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా మాట్లాడుతూ జిల్లాలో గత పదేళ్లుగా 5 లక్షల ప్రత్యేక భీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో జర్నలిస్టులకు హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారానికి దశల వారిగా ఉద్యమిస్తాం అన్నారు.ఈ సందర్భంగా విరహత్ అలీ చేతులమీదుగా 5 లక్షల భీమా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణ మాట్లాడుతూ త్వరలో ఎల్ బి నగర్ లో జర్నలిస్టులకు మాస్టర్ హెల్త్ చెకప్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు.ఈ సమావేశంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు శ్రీశైలం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాధ కిషన్,మాజీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్,భాస్కర్,దుపమ్ ప్రసాద్,శశి పాల్,మధు కుమార్,షకీల్,ప్రణయ్ ముదిరాజ్, సత్యనారాయణ, నరసింహా రావు,సురేందర్,సుభాష్ రెడ్డి,శేఖర్,ఆంజనేయులు,కృష్ణ,కరుణాకర్, పాండు యాదవ్,దర్శనం జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి జోనల్ నూతన కమిషనర్ తో రవీందర్ యాదవ్ భేటీ

- కొత్తగా బాధ్యతలు స్వీకరించడంతో మర్యాదపూర్వక సమావేశం
- కమిషనర్ దృష్టికి నియోజకవర్గంలోని సమస్యలు
- త్వరలోనే చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ

శేరిలింగంపల్లి / తొలిఅడుగు : శేరిలింగంపల్లి నూతన జోనల్ కమిషనర్ హేమంత్ తో బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించడంతో ఆయనను కలిసిన రవీందర్ యాదవ్ సన్మానించారు. సందర్భంగా నూతన కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజవకర్గంలోని పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి వివరించినట్లుగా వెల్లడించారు. శేరిలింగంపల్లి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను కమిషనర్ కు రవీందర్ యాదవ్ సూచనగా వివరించినట్లు తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం ఇద్దరి మధ్య సుదీర్ఘంగా చర్చ జరిగిందన్నారు. శేరిలింగంపల్లి కమిషనర్ గా హేమంత్ రావడంతో అభివృద్ధి వేగంగా సాగుతుందన్న ధీమాను రవీందర్ యాదవ్ వ్యక్తం చేశారు. అలాగే సమావేశంలో పలు డివిజన్ లో చేపట్టాల్సిన పనులను, ప్రజలకు ఉన్న సమస్యలను వివరించారు. వాటిపై త్వరలోనే అధికారులతో సంప్రదించి



తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ తనతో తెలిపారని రవీందర్ యాదవ్ వెల్లడించారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం .. నియోజకవర్గం లో ఉన్న సమస్యలపై పూర్తి స్థాయిలో వివరించినట్లు తెలిపారు.

## దక్షిణాఫ్రికాపై శ్రీలంక గెలుపు



తొలిఅడుగు, :మహిళల ముక్కోణపు సిరీస్‌లో ఆతిథ్య శ్రీలంక జట్టు శుభారంభం చేసింది. ప్రేమదాస స్టేడియంలో దక్షిణాఫ్రికా మహిళలతో జరిగిన లీగ్ మ్యాచ్‌లో శ్రీలంక జట్టు ఐదు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికాను శ్రీలంక బౌలర్లు మల్కీ మధరా(4/50), విహాంగ(3/41) రాణించారు. దీంతో దక్షిణాఫ్రికా జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 235పరుగులే చేసింది. లారా గుడైల్(46), ట్రయాన్(35), లూస్(31)కి తోడు డెర్కేసన్(61) అర్ధసెంచరీతో ఆదుకున్నారు. ఆ లక్ష్యాన్ని శ్రీలంక మహిళల 46.3ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి సునాయాసంగా ఛేదించారు. ఓపెనర్, కెప్టెన్ ఆటపట్టు(6) నిరాశపరిచినా.. పెరీరా(42), గుణరత్నే(29) ఆదుకున్నారు. వీరిద్దరికి తోడు హర్షిత(77), కవిషా దిల్హారి(61) అర్ధసెంచరీలతో ఆదుకున్నారు. దీంతో శ్రీలంక జట్టు 46.3ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 237పరుగులు చేసి విజయం సాధించింది. దక్షిణాఫ్రికా బౌలర్లు మాబాకు రెండు, క్లాస్, క్లార్క్, లూస్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ హర్షితకు దక్కింది. ఆదివారం భారత్–శ్రీలంక జట్ల మధ్య రెండో లీగ్ మ్యాచ్ జరగనుంది.

## గాయంతో మైదానం వీడిన సీనియర్ పేసర్..

తొలిఅడుగు, ఐపీఎల్ 2025లో ఇప్పటి వరకు గుజరాత్ టైటాన్స్ తరఫున 7 మ్యాచ్‌ల్లో నాలుగు వికెట్లు తీసిన ఇషాంత్ శర్మ గాయం పాలయ్యాడు. దీంతో మంచి జోరుమీదున్న ఆ జట్టు విజయాల మీద ఆయన గాయం ఎఫెక్ట్ చూసే అవకాశముంది. శుక్రవారం %ూ=%పై గెలిచినప్పటికీ, మళ్లీ విజయం సాధించిన +ుకు ఈసారి ఆందోళన కలిగించిన విషయం.. జట్టులో అత్యంత అనుభవజ్ఞులైన బౌలర్లలో ఒకరైన ఇషాంత్ శర్మ తన ఎడమ కాలు గాయంతో మ్యాచ్ చివరి ఓవర్లో మైదానాన్ని వదలాల్సి వచ్చింది. ఈ ఘటన రెండో ఇన్నింగ్స్‌లో చోటుచేసుకుంది. అప్పటికే గుజరాత్ విజయం దాదాపుగా ఖరారైన వేళ, ఇషాంత్ తన ఫాలోత్రూ సమయంలో కింద పడిపోవడంతో కాలికి దెబ్బ తగిలింది. గాయం తర్వాత, ఫిజియో సపోర్ట్ స్టాఫ్ సహాయంతో ఇషాంత్ మైదానం నుంచి వెళ్లిపోయాడు. మిగిలిన ఓవర్‌ను స్పిన్నర్ ఆర్ సాయి కిషోర్ పూర్తి చేశాడు. చివరికి శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని +ు జట్టు 38 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఇషాంత్ శర్మ 3.2 ఓవర్లలో 1 వికెట్ తీసి 35 పరుగులు ఇచ్చాడు. ప్రస్తుతం గాయం స్వభావం లేదా తీవ్రతపై ఎటువంటి స్పష్టత లేదు. అది కేవలం క్రాంప్ కావచ్చని భావిస్తున్నారు. ఇప్పటివరకు 7 మ్యాచ్‌ల్లో నాలుగు వికెట్లు మాత్రమే తీసినప్పటికీ, ఆయన పాత్ర గణాంకాలకంటే మించిందే. ఇతరవైపు, గుజరాత్ టైటాన్స్ 10 మ్యాచ్‌ల్లో 7 విజయాలతో ఇప్పటికే ప్లేఆఫ్స్‌కు దాదాపుగా అర్హత సాధించింది. వారు పాయింట్ల పట్టికలో రెండవ స్థానంలో ఉండి, ఇంకా నాలుగు మ్యాచ్‌లు మిగిలివున్నాయి. గ్రూప్ దశలో టాప్ 2లో ఫినిష్ చేసే అవకాశముంది. ఖూా 2025 ట్రోఫీ గెలిచే బలమైన అభ్యర్థులలో +ు ఒకటి. ఇక మ్యాచ్ విషయానికొస్తే సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై గుజరాత్ టైటాన్స్ విజయం దాదాపుగా 16వ ఓవర్లోనే ఖరారైంది. ప్రసిద్ధ్ కృష్ణ తెలివైన సీమింగ్ డెలివరీతో హైన్రిచ్ క్లాసెన్‌ను ఔట్ చేయడంతో గేమ్ +ు వైపు తలకిందులైంది.

## ప్లే-ఆఫ్స్ రేసునుంచి సన్‌రైజర్స్ ఔట్




తొలిఅడుగు, : ప్లే-ఆఫ్స్ రేసులో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓటమి పాలైంది. 2024 సీజన్ రన్నరప్ అయిన సన్‌రైజర్స్ జట్టు గుజరాత్ టైటాన్ నిర్దేశించిన 225 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో నిర్ణీత ఓవర్లు ముగిసేసరికి 6వికెట్లు కోల్పోయి 186పరుగులే చేయగల్గింది. అభిషేక్ శర్మ(74) అర్ధసెంచరీ మినహా మరో బ్యాటర్ రాణించలేకపోయాడు. గుజరాత్ బౌలర్లు సిరాజ్, ప్రసిధ్‌కు రెండేసి, ఇషాంత్, కోర్జెకు ఒక్కో వికెట్ దక్కాయి. ఈ గెలుపుతో గుజరాత్ ప్లే-ఆఫ్స్‌కు చేరువ కాగా.. సన్‌రైజర్స్ మరో మూడు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే ప్లే-ఆఫ్స్ రేసునుంచి నిష్క్రమించింది. అంతకుముందు గుజరాత్ ఓపెనర్ సాయి సుదర్శన్ తృటిలో అర్ధ సెంచరీని మిస్ చేసుకోగా.. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(76) కెప్టెన్సీ ఇన్నింగ్స్‌తో అదరగొట్టాడు. స్టార్ బ్యాటర్ జోస్ బట్లర్(64) కూడా అర్ధ శతకం బాదడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై గుజరాత్ జట్టు 6వికెట్ల నష్టానికి 224 పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. అర్ధసెంచరీకి చేరువైన సాయి సుదర్శన్‌ను యువ స్పిన్నర్ జీషన్ అన్సారీ ఔట్ చేసి తొలి బ్రేక్ అందించాడు. కట్ షాట్ ఆడబోయిన సాయి వికెట్ కీపర్ క్లాసెన్ చేతికి చిక్కాడు. దాంతో 87 పరుగుల వద్ద గుజరాత్ తొలి వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత జోస్ బట్లర్, శుభ్‌మన్ గిల్‌లు ధాటిగా ఆడుతూ స్కోర్ 100 దాటించారు. షమీ వేసిన 10వ ఓవర్లో రెండు ఫోర్లు కొట్టిన గిల్ అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 10 ఓవర్ల ముగిసేసరికి గుజరాత్ జట్టు వికెట్ నష్టపోయి 120 పరుగులు చేసింది. సొంతగడ్డపై గుజరాత్ టైటాన్స్ ఓపెనర్లు సాయి సుదర్శన్(48), శుభ్‌మన్ గిల్(52 నాటౌట్)లు దంచికొట్టారు. గుజరాత్ జట్టు పవర్ ప్లే 6ఓవర్లు ముగిసేసరికి వికెట్ కోల్పోకుండా 82 పరుగులు చేసింది. ఐపిఎల్ చరిత్రలో గుజరాత్‌కు తొలి ఆరు ఓవర్లలో ఇదే అత్యధిక స్కోర్ కావడం విశేషం. ఇంతకుముందు 78/0 అత్యుత్తమంగా ఉండేది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ జట్టు ఆరంభం నుంచే గుజరాత్ బ్యాటర్లు దూకుడు ప్రదర్శించారు. ముఖ్యంగా సాయి సుదర్శన్ కేవలం 23 బంతుల్లోనే 9 ఫోర్ల సహాయంతో 48 పరుగులు చేసి జట్టుకు వేగవంతమైన ఆరంభాన్ని అందించాడు. జీషన్ అన్సారీ బౌలింగ్‌లో కీపర్ క్లాసెన్‌కు క్యాచ్ ఇచ్చి సుదర్శన్ పెవిలియన్ చేరాడు. మరో ఎండ్ లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కూడా విజృంభించి ఆడాడు. గిల్ కేవలం 38 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లతో 76 పరుగులు సాధించి జట్టు స్కోరును పరుగులు పెట్టించాడు. ఉనద్కట్ ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో సుందర్, తెవాటియా, రషీద్ ఖాన్ (0) వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు.

## టైటిల్ ఫేవరెట్స్ =జదీ నే..
## కుండబద్దల కొట్టిన టీమిండియా లెజెండ్..

తొలిఅడుగు, : భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ =జదీ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. 2025 ఐపీఎల్ ట్రోఫీ గెలిచే బలమైన జట్టుగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుని అభివర్ణించారు. “ఈ సీజన్ టైటిల్ ఫేవరెట్స్ =జదీ నే” అని ఆయన స్పష్టం చేశారు. ప్రత్యేకంగా మాట్లాడిన గవాస్కర్, =జదీ సమతుల్యత ఉన్న స్క్వాడ్, స్థిరమైన ప్రదర్శనలపై ప్రశంసలు కురిపించారు. ఈ సీజన్‌లో =జదీ ఆకట్టుకునే ఆటతీరును ప్రదర్శిస్తోంది. రాజత్ పాటిదార్ నేతృత్వంలో ఐపీఎల్ 2025లో ఏడు మ్యాచ్‌లు గెలిచిన తొలి జట్టుగా =జదీ నిలిచింది. మే 3న జరిగే చెన్నై సూపర్ కింగ్స్‌పై మ్యాచ్‌లో విజయం సాధిస్తే, పాయింట్ల పట్టికలో =జదీ టాప్‌కు చేరనుంది. “=జదీ బ్యాటింగ్ బాగా చేసింది, ఫీల్డింగ్‌లోనూ మెరుగ్గా ఉంది. వారికి ముంబై ఇండియన్స్ మాత్రమే పోటీ ఇవ్వగలరు, కానీ వారు ఇప్పుడిప్పుడే ఫామ్‌లోకి వస్తున్నారు. మూడు కఠినమైన మ్యాచులు వారికోసం ఉన్నాయ్. వారు ఆ ఫామ్‌ను కొనసాగిస్తేనే చూస్తాం. కానీ ఇప్పటివరకు చూస్తే, టైటిల్‌కు ప్రధాన పోటిదారు =జదీ నే” అని గవాస్కర్ చెప్పారు. 10 మ్యాచ్‌లలో 7 విజయాలతో, =జదీ ప్రస్తుతం పట్టికలో రెండో స్థానంలో ఉంది. ఆవుట్‌డోర్ మ్యాచ్‌లలో ఓటమి లేకుండానే =జదీ అదరగొట్టింది. గవాస్కర్ అభిప్రాయం ప్రకారం, ముంబై ఇండియన్స్ మాత్రమే రన్ కోసం పోటీ ఇవ్వగల జట్టు. కానీ ముంబై సీజన్‌ను నీరసంగా ప్రారంభించగా, =జదీ ఇప్పటివరకు అద్భుత స్థిరతను చూపించింది. కొత్త కెప్టెన్ రాజత్ పాటిదార్ నాయకత్వంలో, =జదీ 2025లో అత్యంత ఐక్యతతో కూడిన జట్టుగా ఎదిగింది. ఒకరిద్దరిపై ఆధారపడే పాత ఛాయలు పోయాయి. వివిధ మ్యాచ్‌లలో వేరే వేరే ఆటగాళ్లు మెరుస్తూ జట్టును విజయ దిశగా నడిపిస్తున్నారు. 7 విజయాల్లో 5 మంది ఆటగాళ్లు ‘ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్’ అవార్డులు పొందడం దీన్ని నిరూపిస్తోంది. జోష్ హేజిల్వుడ్, క్రుణాల్ పాండ్యా, విరాట్ కోహ్లీ మాత్రమే కాక, టిమ్ డేవిడ్, దేవ్‌దత్ పడిక్కల్, భువనేశ్వర్ కుమార్ లాంటి వారు కూడా కీలక సమయాల్లో నిలబడి =జదీ స్థిరతకు బలాన్నిచ్చారు.

